# హైదరాబాద్ పల్స్
జాతీయ తెలుగు దినపత్రిక
దేశం ముఖ్యం.... దేశ ప్రజల భద్రత ముఖ్యం.... మతం కాదు...
epaper.hyderabadpulsenews.in



విలేకరులు కావలెను
హైదరాబాద్ పల్స్
"ఎంతకైనా తెగిస్తాం... ప్రజల గొంతుకై నిలుస్తాం" అనే నినాదంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభించిన హైదరాబాద్ పల్స్ జాతీయ దినపత్రికకు తెలుగు రాష్ట్రాలలోని అన్ని మండల, నియోజకవర్గాల, జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను. * సీనియర్లకు ప్రాధాన్యత కలదు.
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్
- Dr. RAHUL KUMAR 9989834020
- K. Naveen Kumar 94406 53413
www.hyderabadpulse.com HyderabadPulse @hyderabad



సీఈఓ : కె నవీన్ కుమార్ | ఎడిటర్: డా. రాహుల్ కుమార్ | సంపుటి: 03 | సంచిక : 178 | పేజీలు : 08 | మంగళవారం | 07-07-2026 | వెల :4/-
SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD, SANGAREDDY, WARANGAL, MANCHIRYAL, VIJAYWADA, GUNTUR, KURNOOL, TIRUPATI, KADAPA, BENGALURU, MUMBAI, CHENNAI, DELHI.



2

## ఎందుకు మౌనంగా ఉన్నారు

కాళేశ్వరం అవినీతిపై రేవంత్ రెడ్డి ఎందుకు మౌనంగా ఉన్నారు: రాంచందర్ రావు

కాళేశ్వరం విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ డ్రామాలు ఆడుతున్నాయన్న రాంచందర్ రావు

జాతీయ డ్యాం భద్రతా సంస్థ హెచ్చరించినా మరమ్మతులు చేపట్టలేదని విమర్శ

హైడ్రా కేవలం పేదల ఇళ్లను టార్గెట్ చేస్తోందని మండిపాటు

# టూరిజం హబ్‌గా తెలంగాణ..

### సీఎం రేవంత్ కీలక ఆదేశాలు

అంతర్జాతీయ టూరిజం హబ్‌గా తెలంగాణ..
పర్యాటక రంగంపై సీఎం రేవంత్ ఉన్నతస్థాయి సమీక్ష
తెలంగాణను అంతర్జాతీయ టూరిజం హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యం
తారామతి బారాదరి, దుర్గం చెరువు అభివృద్ధికి ఆదేశాలు
వికారాబాద్, వీరభద్రస్వామి ఆలయ అభివృద్ధిపై దృష్టి
మరిన్ని ఎకో పార్కులు, ఫ్యూచర్ సిటీలో అర్బన్ ఫారెస్ట్ ప్రాజెక్టులు
పురానాపూల్‌ను పర్యాటక కేంద్రంగా మార్చే ప్రతిపాదన
2



హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

తెలంగాణను అంతర్జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. ఈ దిశగా ఎంసీఆర్ హెచ్ఆర్‌డీలోని బోధి పెవిలియన్‌లో సోమవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యాటక శాఖపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలను ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చేయాలని అధికారులను ఆదేశించారు. తారామతి బారాదరిని ప్రముఖ పర్యాటక కేంద్రంగా మరింత అభివృద్ధి చేయాలని, దుర్గం చెరువును పూర్తిస్థాయి టూరిజం హబ్‌గా తీర్చిదిద్దాలని సూచించారు. మంజీరా, దిల్‌కుషా గెస్ట్‌హౌస్‌లను ఆధునికీకరించాలని చెప్పారు. టూరిజం హబ్

# లూటీ చేశారు

బీజేపీ నేతలు రాముడి హుండీలోని సొమ్మును కూడా లూటీ చేశారు: పొన్నం ప్రభాకర్

అయోధ్య రామ మందిర విరాళాల సేకరణలో భారీ అవినీతి జరిగిందన్న పొన్నం ప్రభాకర్

ఈ స్కామ్ కు మోదీ, అమిత్ షా, యోగి బాధ్యత వహించాలని డిమాండ్

దేశ ప్రజలకు బీజేపీ క్షమాపణలు చెప్పాలన్న పొన్నం

2



హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

అయోధ్య రామ మందిర విరాళాల సేకరణలో కోట్ల రూపాయల భారీ అవినీతి జరిగిందంటూ తెలంగాణ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాజకీయ ఎదుగుదల

### గంజాయి రవాణా అరికట్టేందుకు కార్యాచరణ: డీజీపీ సీవీ ఆనంద్
2

## పాపాన్ని అసెంబ్లీ సాక్షిగా కడుక్కోవాలి

### కేసీఆర్.. తెలంగాణకు చేసిన పాపాన్ని అసెంబ్లీ సాక్షిగా కడుక్కోవాలి: మంత్రి పొంగులేటి

హైదరాబాద్ పల్స్,సిద్దిపేట

మాజీ సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ నేతలపై తెలంగాణ రెవెన్యూ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హయాంలోనే కాళేశ్వరం కట్టారని.. ఆ ప్రాజెక్టు పేరుతో నిధులు మెక్కారని ఎద్దేవా చేశారు. కానీ నిందలేమో తమ ప్రభుత్వంపై వేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రతి విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని.. ప్రతిసారి కర్రు కాల్చి వాత పెడుతున్నారని హెచ్చరించారు. సోమవారం సిద్దిపేట జిల్లా ములుగులో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లపట్టాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక శాఖామంత్రి వివేక్ వెంకటస్వామి, జిల్లా కలెక్టర్ హైమావతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడారు.


2

**కాళేశ్వరం కట్టడానికి లక్ష కోట్ల రూపాయలు ఎలా వచ్చాయి..?**

పేదోడి కష్టం తెలియని బీఆర్ఎస్ ప్రభుత్వానికి మాత్రం కాళేశ్వరం కట్టడానికి లక్ష కోట్ల రూపాయలు ఎలా వచ్చాయని మంత్రి పొంగులేటి ప్రశ్నించారు. అధికారం కావాలనే దాహంతో తమ ప్రభుత్వంపై నిందలు మోపడం బీఆర్ఎస్ నేతలు ఆపాలని హితవు పలికారు. చిత్తశుద్ధితో సలహాలు ఇవ్వాలనుకుంటే అసెంబ్లీకి రావాలని కోరారు. ప్రపంచంలో ఉన్న



2

## నిందితుడు పరారీ

మహబూబ్‌నగర్ జిల్లా జైలు నుంచి పరారైన పోక్సో కేసు నిందితుడు

మైనర్ బాలికను ప్రేమించి పెళ్లి చేసుకున్న కిశోర్ రెడ్డి


బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదుతో పోక్సో కేసు నమోదు

టవళ్ల సహాయంతో జైలు నుంచి జంప్

# ఇక 24 గంటల సేవలు...

- ఆర్టీజీ కేంద్రం నుంచి ఇక 24 గంటల సేవలు... సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు
- ప్రజా సమస్యలపై రియల్ టైమ్‌లో స్పందించాలని అధికారులకు సీఎం ఆదేశం
- పీజీఆర్ఎస్ కింద పెండింగ్ దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలి
- పట్టణ ప్రాంతాల్లో జీరో వేస్ట్ లక్ష్యంగా మూడు నెలల్లో చెత్త తొలగింపు
- గంజాయిపై ఉక్కుపాదం మోపాలి, మహిళల భద్రతకు పెద్దపీట
- మారుమూల గ్రామాల్లో కమ్యూనికేషన్ టవర్ల ఏర్పాటుకు కార్యాచరణ

2




హైదరాబాద్ పల్స్,అమరావతి

ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, సమస్యలపై రియల్ టైమ్‌లోనే స్పందన ఉండాలని, ప్రభుత్వ సేవల్లో వేగాన్ని పెంచాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. ఐదు రోజుల జిల్లాల పర్యటన ముగించుకుని అమరావతికి చేరుకున్న

# తీర్పు రిజర్వ్

- బండి భగీరథ్ బెయిల్ పిటిషన్‌పై తీర్పు రిజర్వ్
- బండి భగీరథ్ బెయిల్ పిటిషన్‌పై ముగిసిన వాదనలు
- భగీరథ్‌కు బెయిల్ ఇవ్వొద్దని బాధితురాలి తరపు న్యాయవాది వాదన
- సాక్షులను ప్రభావితం చేసే అవకాశం ఉందని వివరణ
- బాధితురాలి వాంగ్మూలం ఆధారంగా అభియోగాలను సవరించినట్లు పోలీసుల వెల్లడి
- నిందితుడు పలుమార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడని ప్రాసిక్యూషన్ వాదన


2


2

పహల్గామ్ దాడి వెనుక

## పాక్ కుట్ర..

హఫీజ్ సయీద్‌ను నిందితుడిగా చేర్చిన ఎన్ఐఏ

వ్యక్తిగత హోదాలో హఫీజ్ సయీద్‌ను నిందితుడిగా పేర్కొన్న ఎన్ఐఏ

లష్కరే తోయిబా, టీఆర్ఎఫ్ అధినేతగానూ అభియోగాలు

యూఏపీఏ, బీఎన్ఎస్ కింద తీవ్ర అభియోగాలు నమోదు

పాక్ కుట్రపై కొనసాగుతున్న ఎన్ఐఏ దర్యాప్తు

# ఎందుకు మౌనంగా ఉన్నారు

మొదటి పేజీ రువాయి

జనసంఘ్ స్థాపకుడు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలను హైదరాబాద్ లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయతో పాటు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు తదితర నేతలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. దేశ సమైక్యత కోసం ముఖర్జీ చేసిన త్యాగాలు మరువలేనివని ఈ సందర్భంగా నేతలు స్మరించుకున్నారు.ఈ సందర్భంగా రాంచందర్ రావు మాట్లాడుతూ... కాళేశ్వరం ప్రాజెక్టు వైఫల్యాలపై కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పొలిటికల్ డ్రామాలు ఆడుతున్నాయని మండిపడ్డారు. జాతీయ డ్యాం భద్రతా సంస్థ హెచ్చరించినా మరమ్మతులు చేపట్టకపోవడం పాలకుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును ఏటీఎంలా వాడుకుంటే.. ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి ఆ అవినీతిపై ఎందుకు మౌనంగా ఉంటున్నారని నిలదీశారు.మరోవైపు హైడ్రా కూల్చివేతల తీరుపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. హైడ్రా కేవలం పేదల ఇళ్లను టార్గెట్ చేస్తోందని... ఎంఐఎం నేతలకు చెందిన ఫాతిమా విద్యాసంస్థల అక్రమ కట్టడాలపై కోర్టులు తప్పుబట్టినా ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్-ఎంఐఎం దోస్తీ వల్లే ఈ పక్షపాతమని... హైడ్రా అందరికీ ఒకే చట్టాన్ని వర్తింపజేయాలని, లేనిపక్షంలో విపక్షాల అక్రమాలపై రాష్ట్రవ్యాప్త పోరాటానికి దిగుతామని హెచ్చరించారు

# లూటీ చేశారు

మొదటి పేజీ రువాయి

కోసం దేవుడిని వాడుకోవడంలో బీజేపీ పరాకాష్ఠకు చేరిందని మండిపడ్డారు. దేశవ్యాప్తంగా సామాన్య ప్రజలు తమ స్తోమతకు తగినట్లుగా రామయ్య గుడి కోసం విరాళాలు ఇస్తే, కమలం పార్టీ నేతలు ఆ సొమ్మును కూడా వదలకుండా అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు."బీజేపీ నాయకులు శ్రీరాముడి పేరును, అక్షింతలను అడ్డం పెట్టుకుని ఇళ్ల వెంట తిరిగి విరాళాలు వసూలు చేశారు. తీరా చూస్తే ఆ నిధుల్లోనే కోట్లాది రూపాయల అవినీతికి తెరలేపారు. దేవుడి హుండీలోని సొమ్మును సైతం లూటీ చేయడం దేశ ప్రజలందరినీ అవమానించడమే" అని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ నేతల అసలు రంగును, వారి అవినీతి అక్రమాలను అక్కడి స్థానిక ప్రజలు ముందే గుర్తించారని... అందుకే అయోధ్య పరిధిలోని లోక్‌సభ స్థానంలో బీజేపీ అభ్యర్థిని అక్కడి ఓటర్లు ఓడించి బుద్ధి చెప్పారని పొన్నం ప్రభాకర్ గుర్తుచేశారు.భక్తి వేరు, రాజకీయం వేరని స్పష్టం చేసిన మంత్రి... ఈ విరాళాల కుంభకోణానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్‌లదే పూర్తి బాధ్యతని అన్నారు. దేవుడి పేరుతో సాగించిన ఈ పెద్ద స్కాంపై బీజేపీ తక్షణమే స్పందించాలని, దేశ ప్రజలందరికీ బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. భక్తి ముసుగులో రాజకీయ వ్యాపారం చేసే శక్తులను ప్రజలు ఇకనైనా గుర్తించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు

# గంజాయి రవాణా అరికట్టేందుకు కార్యాచరణ: డీజీపీ సీవీ ఆనంద్

మొదటి పేజీ రువాయి

మణుగూరు, జులై 06: రాష్ట్రంలో గంజాయి రవాణాను అరికట్టేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నాం అని తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ తెలిపారు. సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మణుగూరులో నూతన పోలీస్ స్టేషన్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం డీజీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ.. ప్రతి పోలీస్ అధికారి డ్రగ్స్‌పై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. గంజాయి పెంచే వారిని తీవ్రవాదుల కంటే ఎక్కువగా పరిగణిస్తామని హెచ్చరించారు. ప్రజలకు మంచి సేవలు అందించాలని ఈ సందర్భంగా పోలీసులకు ఆయన సూచించారు.ప్రజలకు ఆటంకం కలగకుండా శాంతి భద్రతలు కాపాడాలని పోలీసులకు తెలంగాణ డీజీపీ స్పష్టం చేశారు. ఏఐ టెక్నాలజీతో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని పోలీసులకు వివరించారు. యువత డ్రగ్స్‌కి అలవాటు కాకుండా ఉండేందుకు కఠినమైన చర్యలు చేపట్టాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో మావోయిస్టులను పూర్తిగా అదుపు చేశామని గుర్తు చేశారు. ప్రస్తుతం కొత్తగా మాదక ద్రవ్యాలు, సైబర్ క్రైమ్స్, రోడ్డు ప్రమాదాలపై దృష్టి సారించాలని పోలీసులకు స్పష్టం చేశారు.



# నిందితుడు పరారీ

మొదటి పేజీ రువాయి

మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో సంచలన ఘటన చోటుచేసుకుంది. పోక్సో కేసులో రిమాండ్ ఖైదీగా ఉన్న ఒక నిందితుడు మహబూబ్‌నగర్ జిల్లా జైలు నుంచి సినిమా ఫక్కీలో తప్పించుకు పారిపోయాడు. వనపర్తి జిల్లా అమరచింత మండలం నందిమల్ల గ్రామానికి చెందిన కిశోర్ రెడ్డి... ఒక మైనర్ బాలికను ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు, అతడిని అరెస్ట్ చేసి జైలుకు తరలించారు.గత 25 రోజులుగా రిమాండ్‌లో ఉన్న కిశోర్ రెడ్డి, జైలు నుంచి పారిపోయేందుకు పక్కా ప్లాన్ వేశాడు. ఇందుకోసం తోటి ఖైదీల టవళ్లను సేకరించినట్లు తెలుస్తోంది. జైలు బాత్‌రూం పైకి ఎక్కి, రక్షణ గోడపైకి చేరుకున్నాడు. అనంతరం సేకరించిన టవళ్లను ఒకదానికొకటి గట్టిగా ముడివేసి, తాడులా మార్చి గోడ అవతలి వైపునకు జారి తప్పించుకున్నాడు.ఖైదీ పరారీని గుర్తించిన జైలు అధికారులు వెంటనే స్థానిక వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టారు. కాగా, జైలు నుంచి పారిపోయిన అనంతరం నిందితుడు తన తల్లిదండ్రులకు ఫోన్ చేసి... తాను ఇంటికి వస్తున్నట్లు చెప్పగా, వారు వద్దని వారించినట్లు పోలీసులు గుర్తించారు. జైలు భద్రతా వైఫల్యంపై జైళ్ల శాఖ డీఐజీ రహస్యంగా విచారణ జరపినట్టు సమాచారం. నిందితుడి కోసం ఆత్మకూరు, వనపర్తి పరిసర ప్రాంతాల్లో పోలీసులు గాలిస్తున్నారు.

# పహల్గామ్ దాడి వెనుక పాక్ కుట్ర..

మొదటి పేజీ రువాయి

కశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. పాకిస్థాన్‌కు చెందిన లష్కరే తోయిబా (ఎల్ఈటీ) వ్యవస్థాపకుడు హఫీజ్ సయీద్‌ను నిందితుడిగా పేర్కొంటూ జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) అదనపు చార్జ్‌షీట్‌ను దాఖలు చేసింది. ఈ దాడి వెనక సరిహద్దు అవతల నుంచి పన్నిన కుట్ర, ఉగ్రవాద సంస్థల పాత్రపై దర్యాప్తు కొనసాగుతున్న నేపథ్యంలో ఈ చర్యకు ప్రాధాన్యం ఏర్పడింది.జమ్మూలోని ఎన్ఐఏ ప్రత్యేక కోర్టులో దాఖలైన సప్లిమెంటరీ చార్జ్‌షీట్‌లో హఫీజ్ సయీద్‌ను వ్యక్తిగత హోదాలోనే కాకుండా నిషేధిత లష్కరే తోయిబా, దాని అనుబంధ సంస్థ 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్' (టీఆర్ఎఫ్) అధినేతగా కూడా నిందితుడేనని పేర్కొంది. అతనిపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)-2023, చట్టవిరుద్ధ కార్యకలాపాల నిరోధక చట్టం (యూఏపీఏ)-1967 కింద పలు అభియోగాలు నమోదు చేసింది. భారత్‌పై యుద్ధం చేయడానికి కుట్ర పన్నడం, ఉగ్రదాడికి సరిహద్దు అవతల నుంచి ప్రణాళిక రూపొందించడం వంటి తీవ్రమైన ఆరోపణలను కూడా ఎన్ఐఏ చేర్చింది.ఇప్పటికే దాఖలైన 1,597 పేజీల అసలు చార్జ్‌షీట్‌కు కొనసాగింపుగా ఈ అదనపు చార్జ్‌షీట్‌ను సమర్పించినట్లు ఎన్ఐఏ తెలిపింది. శాస్త్రీయ ఆధారాలు, క్షేత్రస్థాయి విచారణ, సాంకేతిక సాక్ష్యాల ఆధారంగా పాకిస్థాన్ కుట్ర, హఫీజ్ సయీద్ పాత్రను వివరించినట్లు వెల్లడించింది.గతేడాది డిసెంబర్ 15న దాఖలైన తొలి చార్జ్‌షీట్‌లో పాకిస్థాన్‌కు చెందిన ఉగ్రవాది సాజిద్ జట్, ఆపరేషన్ మహాదేవ్‌లో హతమైన ముగ్గురు ఉగ్రవాదులు, అరెస్టయిన ఇద్దరు నిందితులను ఎన్ఐఏ చేర్చింది. లష్కరే తోయిబా, టీఆర్ఎఫ్‌లపై కూడా అభియోగాలు మోపింది. 2025 ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన ఈ దాడిలో మతాన్ని లక్ష్యంగా చేసుకుని పర్యాటకులపై కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 25 మంది పర్యాటకులు, ఒక స్థానిక పౌరుడు ప్రాణాలు కోల్పోయారు.మొదట అనంత్‌నాగ్ జిల్లా పహల్గామ్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ప్రాథమిక దర్యాప్తు అనంతరం కేంద్ర హోంశాఖ ఈ కేసును ఎన్ఐఏకు బదిలీ చేసింది. పాకిస్థాన్ ప్రోత్సహిస్తున్న ఉగ్రవాద నెట్‌వర్క్, ఈ దాడి వెనుక ఉన్న విస్తృత కుట్రపై దర్యాప్తు కొనసాగుతోందని ఎన్ఐఏ తెలిపి

# పాపాన్ని అసెంబ్లీ సాక్షిగా కడుక్కోవాలి

మొదటి పేజీ రువాయి

ఏడు వింతలు కాదని.. ఎనిమిదో వింత కాళేశ్వరమని ఆనాడు చెప్పిన పెద్దమనిషి అసెంబ్లీకి రావాలని సూచించారు. కాళేశ్వరం ఎలా కట్టారో చెప్పాలని, కేసీఆర్ తెలంగాణకు చేసిన పాపాన్ని అసెంబ్లీ సాక్షిగా కడుక్కోవాలని పేర్కొన్నారు.

**చిత్తశుద్ధితో ఇళ్లను మంజూరు చేస్తున్నాం..**

రాష్ట్రంలో 32 వేల పూరి గుడిసెలు ఉన్నాయని మంత్రి పొంగులేటి తెలిపారు. మొదటి విడతలో ఇవ్వలేక పోయిన వాటికి రెండో విడత ఇందిరమ్మ ఇళ్లలో ఇస్తామని.. వారికే మొదటి ప్రాధాన్యం కల్పిస్తామని వెల్లడించారు. ఏ పార్టీల్లోని లబ్ధిదారులైనా.. పైరవీ లేకుండా చిత్తశుద్ధితో ఇళ్లను మంజూరు చేస్తున్నామని వివరించారు. కేసీఆర్ హయాంలో సిద్దిపేట గజ్వేల్, సిరిసిల్ల, నియోజకవర్గాల్లో మాత్రమే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అత్యధికంగా కట్టుకున్నారని చెప్పారు. వేరే నియోజకవర్గాల్లో అరకొరగా 50, 60 ఇళ్లు కట్టి అసంపూర్తిగానే వదిలేశారని తెలిపారు. రెండోవిడతలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా రెండున్నర లక్షల ఇళ్లను మంజూరు చేశామని వ్యాఖ్యానించారు. గతంలో అసంపూర్తిగా ఉన్న ఇళ్లకు కూడా డబ్బులు ఇవ్వాలని కేబినెట్‌లో నిర్ణయించామని చెప్పుకొచ్చారు. ప్రతి నియోజకవర్గంలో అసంపూర్తిగా ఉన్న 500 ఇళ్లకు నిధులు మంజూరు చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు

# ఇక 24 గంటల సేవలు...

మొదటి పేజీ రువాయి

ఆయన, సచివాలయంలోని రియల్ టైమ్ గవర్నెన్సు (ఆర్టీజీ) కేంద్రంలో ఉన్నతాధికారులతో సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. పురపాలక, పంచాయితీరాజ్, హోం, ఎక్సైజ్ వంటి కీలక శాఖల పనితీరు, ప్రజా సేవల్లో నాణ్యతపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు. వేగంగా స్పందించగలిగితేనే పౌరులకు మెరుగైన సేవలు అందించగలమని, పాలనలో జవాబుదారీతనం పెరుగుతుందని ఆయన అన్నారు.రియల్ టైమ్ గవర్నెన్సు కేంద్రం నుంచి ప్రజలకు వాస్తవ సమయంలోనే స్పందన అందాలని చంద్రబాబు స్పష్టం చేశారు. విశాఖ సముద్ర తీరంలో బోటు మునిగి మత్స్యకారులు గల్లంతైన ఘటనను ఉదాహరణగా చూపుతూ, ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో వివిధ ప్రభుత్వ విభాగాలు ఎంత తక్షణమే సమన్వయంతో స్పందించాయన్నదే కీలకమని అన్నారు. ప్రభుత్వ యంత్రాంగం మధ్య సమన్వయం కోసం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) ఆధ్వర్యంలో తరచూ మల్టీ డిపార్ట్‌మెంట్ కోఆర్డినేషన్ సమావేశాలు జరగాలని సూచించారు. ఆర్టీజీ కేంద్రం 24 గంటలూ ప్రజలకు సేవలందించేలా పటిష్ఠమైన చర్యలు చేపట్టాలని నిర్దేశించారు."ఏఐ మెథడాలజీ ద్వారా చిత్తూరు జిల్లాలో సంతృప్తి స్థాయి నమోదు చేస్తున్నాం. అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలు చేయడం వల్ల ప్రజాభిప్రాయం నేరుగా తెలుసుకునే అవకాశం ఉంటుంది. నియోజకవర్గ స్థాయిలో 'లాస్ట్ మైల్ గవర్నెన్స్' ప్రజలకు అందాలి. రాష్ట్ర అభివృద్ధి, ప్రజాపాలనలో పొలిటికల్ మేనేజ్‌మెంట్, బ్యూరోక్రటిక్ యాక్షన్ సమపాళ్లలో ఉండాలి," అని ముఖ్యమంత్రి విశ్లేషించారు.

పీజీఆర్ఎస్ పరిష్కారానికి యాక్షన్ ప్లాన్

పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టమ్ (పీజీఆర్ఎస్) కింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని సీఎం చంద్రబాబు గట్టిగా ఆదేశించారు. వివిధ కేటగిరీలు, శాఖలకు చెందిన పీజీఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారానికి ఒక పక్కా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలన్నారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను ఆర్థిక, ఆర్థికేతర అంశాలుగా విభజించి, ప్రాధాన్యతా క్రమంలో పరిష్కారం చూపాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఫలితాలు కనిపించేలా కలెక్టర్లు, ఉన్నతాధికారులు పూర్తి బాధ్యత తీసుకోవాలని స్పష్టం చేశారు.

పట్టణాల్లో 'జీరో వేస్ట్' లక్ష్యం

రాష్ట్రంలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో పేరుకుపోయిన 23 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను రాబోయే మూడు నెలల్లోగా యుద్ధప్రాతిపదికన తొలగించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లో 'జీరో వేస్ట్' సాధించడమే మన లక్ష్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ బృహత్కార్యంలో ప్రజాప్రతినిధులు కూడా భాగస్వాములై శ్రద్ధ పెట్టాలని కోరారు. క్షేత్రస్థాయిలో తాగునీరు, వ్యర్థాల సేకరణకు స్వచ్ఛ రథాలు, ఇంటింటికీ చెత్త సేకరణ వంటి కార్యక్రమాలపై నిర్దిష్ట ప్రామాణిక కార్యాచరణ విధానం జారీ చేయాలని అధికారులను ఆదేశించారు.

గంజాయిపై ఉక్కుపాదం.. భద్రతకు పెద్దపీట

రాష్ట్రంలో గంజాయి ముఠాలను పూర్తిగా నియంత్రించాలని, వాటిపై ఉక్కుపాదం మోపాలని హోం శాఖ అధికారులకు సీఎం నిర్దేశించారు. కేంద్ర ప్రభుత్వం 'డ్రగ్ ఫ్రీ కంట్రీ' లక్ష్యంతో పనిచేస్తోందని, దానికి అనుగుణంగా రాష్ట్రంలో గంజాయి నిర్మూలనకు గట్టి చర్యలు తీసుకోవాలని అన్నారు. గంజాయి నిర్మూలనపై తీసుకుంటున్న చర్యల సమాచారాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. అదే సమయంలో మహిళలపై నేరాలు గణనీయంగా తగ్గాలని, వారి భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు. గిరిజన ప్రాంతాల్లో అన్నా క్యాంటీన్ల ఏర్పాటుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కూడా సూచించారు.ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల ద్వారా ఎలాంటి ఫలితాలు సాధిస్తున్నామో ఎప్పటికప్పుడు విశ్లేషించుకోవాలని, పాలనలో పొదుపు మంత్రాన్ని పాటించాలని అధికారులకు హితవు పలికారు. మారుమూల ప్రాంతాల్లో కమ్యూనికేషన్ నెట్‌వర్క్ కనెక్టివిటీ కోసం టవర్లను ఏర్పాటు చేసేందుకు టెలికాం ఆపరేటర్లతో మాట్లాడి కార్యాచరణ చేపట్టాలన్నారు.ఈ సమీక్షా సమావేశంలో మంత్రి కొలుసు పార్థసారధి, సీఎస్ నీరభ్ కుమార్ ప్రసాద్, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా, పురపాలక, ఎక్సైజ్, పోలీసు శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# టూరిజం హబ్‌గా తెలంగాణ..

మొదటి పేజీ రువాయి

డెవలప్‌మెంట్ పథకం కింద వికారాబాద్‌ను అభివృద్ధి చేయాలని, అక్కడి వీరభద్రస్వామి ఆలయ అభివృద్ధికి యాదాద్రి తరహాలో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.పర్యావరణహిత పర్యాటకానికి ప్రాధాన్యమిస్తూ 'క్యూర్' పరిధిలోని అటవీ భూములను 'ఎకో టూరిజం' కింద అభివృద్ధి చేయాలని సీఎం సూచించారు. గుర్రంగూడ ఎకో పార్క్ తరహాలో నగరంలో మరిన్ని ఎకో పార్కులు ఏర్పాటు చేయాలని చెప్పారు. ఫ్యూచర్ సిటీలోని అటవీ ప్రాంతాలను అంతర్జాతీయ ప్రమాణాలతో అర్బన్ ఫారెస్ట్ ప్రాజెక్టులుగా తీర్చిదిద్దాలని తెలిపారు. ఈ ప్రాజెక్టుల పర్యవేక్షణకు ప్రత్యేక అధికారిని నియమించాలని ఆదేశించారు.పాతబస్తీలోని చారిత్రక పురానాపూల్ వంతెనను ప్రత్యేక పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసే అవకాశాలను పరిశీలించాలని సీఎం సూచించారు. అవసరమైతే అక్కడి ట్రాఫిక్‌ను మళ్లించి పర్యాటక జోన్‌గా మార్చాలని అధికారులకు తెలిపారు

# తీర్పు రిజర్వ్

మొదటి పేజీ రువాయి

పోక్సో కేసులో అరెస్టైన బండి భగీరథ్ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో సోమవారం వాదనలు ముగిశాయి. ఇరు పక్షాల వాదనలు విన్న న్యాయస్థానం తీర్పును రిజర్వ్ చేసింది.భగీరథ్‌కు బెయిల్ మంజూరు చేయవద్దని బాధితురాలి తరపు న్యాయవాది కోర్టును కోరారు. నిందితుడి తండ్రి కేంద్ర మంత్రి కావడంతో కేసుపై ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. దర్యాప్తు పూర్తయ్యే వరకు బెయిల్ ఇవ్వొద్దని వాదించారు. ఇంకా పలువురు సాక్షులను విచారించాల్సి ఉందని తెలిపారు. ఈ దశలో బెయిల్ మంజూరైతే వారిపై ప్రభావం చూపే అవకాశం ఉందని తెలిపారు. భగీరథ్ జైలులో ఉంటేనే దర్యాప్తు పారదర్శకంగా సాగుతుందని పేర్కొన్నారు.మరోవైపు పేట్‌బషీరాబాద్ పోలీసులు దాఖలు చేసిన కౌంటర్‌లో కీలక అంశాలను ప్రస్తావించారు. బాలిక తల్లి ఫిర్యాదు మేరకు పోక్సో కేసు నమోదు చేశామని తెలిపారు. బాధితురాలి వాంగ్మూలం నమోదు చేసిన తర్వాత ఆరోపణల తీవ్రత దృష్ట్యా అభియోగాలను సవరించినట్లు కోర్టుకు వెల్లడించారు. బాధితురాలి వాంగ్మూలం ప్రకారం నిందితుడు స్నేహం పేరుతో పరిచయం పెంచుకుని పలుమార్లు లైంగిక దాడికి పాల్పడినట్లు ప్రభుత్వం తరపు న్యాయవాది తెలిపారు

# వైద్య ఖర్చులకు మరో ఇద్దరికీ మేవా ఆర్థికసాయం

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జులై 06, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**
బూర్గంపహాడ్ మండలం సారపాక గ్రామానికి చెందిన ముస్లిం ఎంపవర్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ (మేవా) వెల్ఫేర్ సొసైటీ. ఆధ్వర్యంలో బూర్గంపహాడ్ మండల కేంద్రంనికి చెందిన ఇద్దరికీ వైద్య ఖర్చులకోసం 10000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది.గత కొంత కాలం గా అనారోగ్యంతో బాధపడుతున్న షేక్ ఆశ అనే మహిళ నోటి క్యాన్సర్ అని నిర్ధారణ కాగా మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తీసుకెళ్లి అక్కడ చికిత్స అందిస్తున్నారు గత డిసెంబర్ నెలలో ఈమెకు మేవా ద్వారా పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది ఆమె ఆరోగ్యం కొంతవరకు కుదుటపడటంతో మరోసారి వైద్య ఖర్చుల నిమిత్తం మేవా వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు ఆశ కి మేవా వెల్ఫేర్ సొసైటీ తరుపున మరోసారి రూ. 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం ను అందజేశారు.అదేవిధంగా మండల కేంద్రం లోని గౌతంపురం కానీ చెందిన షేక్ మహబూబ్ అలీ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ వైద్యం చేయించుకుంటున్నారు. వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి గమనించి మేవా కమిటీ తరపున వారికి కూడా 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మేవా ప్రతినిధులు మాట్లాడుతూ, ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని, భవిష్యత్తులో కూడా అవసరమైన వారికి తమ సంస్థ ద్వారా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. ఇందులో భాగస్వామీ అయిన ప్రతి ఒక్కరికి



పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నామన్నార ఆశ. మహబూబ్ అలీ ఆరోగ్యం త్వరగా మెరుగుపడాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మహమ్మద్ ముస్తఫా గ్రామ పెద్దలు షేక్ దస్తగిరి. మహమ్మద్ ఇమ్రాన్. సోహెల్ పాషా. ఖమర్. అబ్దుల్ సలీమ్. రెహమాన్.గౌస్. తదితరులు పాల్గొన్నారు

# ఎస్ఐఆర్ పై అప్రమత్తంగా ఉండండి : ఎమ్మెల్యే జిఎంఆర్


**బి ఎల్ ఓ ల పనితీరు అధ్వాన్నం.**

**ఓటర్లకు అవగాహన కల్పించడంలో ప్రభుత్వం విఫలం**

**జులై 12న పటాన్చెరులో మాజీ మంత్రి హరీష్ రావు పర్యటన**

**ఎస్ ఐ ఆర్, బిఆర్ఎస్ పార్టీ డిజిటల్ మెంబర్షిప్ పై అవగాహన సదస్సు**

**పటాన్చెరు, హైదరాబాద్ పల్స్ న్యూస్, జులై 06 :**
కేంద్ర ఎన్నికల సంఘం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) అంశంలో ఓటర్లకు అవగాహన కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు ఘోరంగా విఫలమవుతున్నారని.. అర్హులైన ఓటరు తమ ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం పొంచి ఉందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.బిఆర్ఎస్ పార్టీ తరఫున నియమించబడిన బూత్ లెవెల్ ఏజెంట్లు అప్రమత్తంగా ఉండి.. అర్హులైన ప్రతి ఓటు ఎస్ఐఆర్లో నమోదు చేయించాలని ఆయన సూచించారు. ఎస్ఐఆర్, బిఆర్ఎస్ పార్టీ డిజిటల్ మెంబర్షిప్ అంశాలపై బి ఎల్ ఏ లకు అవగాహన కల్పించేందుకు ఈ నెల 12 న పటాన్చెరు లోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో మాజీ మంత్రి, సిద్దిపేట శాసన సభ్యులు హరీష్ రావు ముఖ్య అతిథిగా అవగాహన సదస్సు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.సోమవారం ఉదయం పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.మినీ ఇండియా గా పేరుందిన పటాన్చెరు నియోజకవర్గంలో ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై ఓటర్లకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించకపోవడం మూలంగా ఓటర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.



దేశంలోని 28 రాష్ట్రాల ప్రజలు నియోజకవర్గంలో నివాసం ఏర్పరచుకొని తమ జీవనాన్ని కొనసాగిస్తున్నారని.. వీరి ఓటు హక్కు అంశం ప్రశ్నార్థకంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నియమించిన బూత్ లెవెల్ అధికారులు క్షేత్రస్థాయిలో ఆశించిన మేరకు పనిచేయడం లేదని అసహనం వ్యక్తం చేశారు.బిఆర్ఎస్ తరపున నియమించబడిన బూతు లెవల్ ఏజెంట్లు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ప్రతి ఓటరుకి ఎస్ఐఆర్ పై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి.. తమ వివరాలు నమోదు చేయించుకునేలా కృషి చేయాలని సూచించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్ఐఆర్ పేరుతో బిఆర్ఎస్ ఓట్లను తొలగించాలన్న కుట్రతో పనిచేస్తున్నాయని ఆరోపించారు.ఇటీవల జరిగిన పశ్చిమబెంగాల్ ఎన్నికల్లో మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నియోజకవర్గంలో 70 వేల ఓట్లు తొలగించి.. ఆమెను ఓడించారని గుర్తు చేశారు.పటాన్చెరు నియోజకవర్గంలో అత్యధిక ఓట్లు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని తొమ్మిది డివిజన్లో ఉన్నాయని.. రాబోయే బల్దియా



ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ క్లీన్ స్వీప్ చేయాలంటే ప్రతి ఓటును రక్షించుకోవాల్సిన ఆవశ్యకత కార్యకర్తలపై ఉందని తెలిపారు.రెండు చోట్ల ఓటు కలిగిన ఓటర్లకు స్థానికంగానే ఓటు ఉంచుకునేలా సూచించాలని కోరారు. ఈ అంశాలపై కార్యకర్తలకు అవగాహన కల్పించేందుకు ఈనెల 12వ తేదీన పటాన్చెరులో మాజీ మంత్రి హరీష్ రావు నేతృత్వంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.అన్ని స్థాయిల ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, బిఎల్ఏలు భారీ సంఖ్యలో కార్యక్రమానికి హాజరుకావాలని ఎమ్మెల్యే జిఎంఆర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కర్నల్ ఎంట్రీతో రాజ్యాధికార పార్టీకి కొండంత బలం....

**జనగామలో గులాబీ, కాంగ్రెస్ కోటలలో కదలిక...**

**జనగామ గడ్డపై రాజ్యాధికార జెండా ఎగరేస్తాం..**

**ప్రతి ఒక్కరినీ సైనికుడిలా మారుస్తాం...**

**రాజ్యాధికార పార్టీకి కొండంత అండ..**

**జిల్లా నాయకుల హర్షం....**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 06, తెలంగాణ బ్యూరో :**
జనగామ జిల్లా బీసీ హక్కుల సాధన కోసం, సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడుతున్న తీన్మార్ మల్లన్న నేతృత్వంలోని తెలంగాణ రాజ్యాధికార పార్టీలోకి మాజీ సైనికుడు డాక్టర్ కర్నల్ మాచర్ల బిక్షపతి చేరికతో పార్టీకి కొండంత బలం చేకూరింది అని జనగామ జిల్లా నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందించి ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ కర్నల్ మాచర్ల బిక్షపతి మాట్లాడుతూ... దేశ సరిహద్దుల్లో శత్రువులతో పోరాడాను ఇప్పుడు నా బహుజన ప్రజల హక్కుల కోసం, సామాజిక న్యాయం కోసం తీన్మార్ మల్లన్నతో కలిసి ప్రజాక్షేత్రంలో పోరాడుతాను, ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో నిరంతర పోరాటం చేస్తానని ఆయన స్పష్టం చేశారు. పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకులకు, మహిళలకు, యువతకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ, పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఉదరి



సతీష్,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జిట్టబోయిన నరేష్, జిల్లా మైనార్టీ అధ్యక్షులు బబ్బులు, జిల్లా మహిళా అధ్యక్షురాలు దండు రాణి, మైనార్టీ పట్టణ అధ్యక్షులు పాషా, పార్టీ సీనియర్ నాయకులు అంజిత్ పాషా, పాషా, నజిమబేగం, యాస్మిన్ సుల్తానా, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఓటరు జాబితా సవరణకు గ్రామ ప్రజలు సహకరించాలి....

**వార్డు సభ్యులు కర్రే చంద్రశేఖర్**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 06, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (సర్) కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి వార్డు సభ్యులు కర్రే చంద్రశేఖర్, గోపి ఎల్లయ్య, బిఆర్ఎస్ పార్టీ బిఎల్ఎ నాయకులు చల్లూరి రామస్వామి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామంలో నిర్వహిస్తున్న బిఎల్ఓ అధికారులు ఇంటింటికి ఓటరు వివరాలను సేకరిస్తున్న వారికి ప్రజలందరూ వారికి సహకారం అందించాలని కోరారు. ఓటరు జాబితాలో పేరు నమోదు నిర్వాహన సవరణ చిరునామా మార్పు కొత్త ఓటరు నమోదు వంటి అంశాలు అవసరమైన పత్రలు అధికారులకు అందజేసీ (సర్) విజయవంతం కావటానికి గ్రామస్థులు సహకరించాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని ఓటరు జాబితాలో ఏదైనా పొరపాట్లు ఉంటే బిఎల్ఓ అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలందరూ సహకారంతోనే పారదర్శకమైన ఖచ్చితమైన ఓటరు జాబితా రూపొందటం సాధ్యమవుతుందని అన్నారు.



ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ బిఎల్ఎలు, గ్రామస్తులు మీనయ్య, గుజరాతి వెంకట్, కాలియా లాకు, శంకర్, తదితరులు ఉన్నారు

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన నాయకులు




**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 06, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే, యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో సోమవారం రోజు యాదగిరిగుట్టలోని ఆయన కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎం రిలీఫ్ ఫండ్) చెక్కులను దత్తాయపల్లి గ్రామానికి చెందిన లబ్ధిదారులకు అందజేసినట్లు తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అందిస్తు ప్రజా ఆశీర్వాదం పొంది అభివృద్ధి పథంలో దూసుకుపోతుందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, దత్తాయపల్లి సర్పంచ్ జేరిపోతుల కరుణాకర్ మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు మమతా రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు వార్డు సభ్యులు ధ్యానబోయిన నవీన్ ముదిరాజ్ లబ్ధి దారులు పోతరాజు పద్మ, గుజ్జ లక్ష్మి తదితరులు ఉన్నారు

# భువనగిరిలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి...



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 06, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** భారత రాజకీయాల్లో సామాజిక న్యాయానికి చిరునామా, మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతిని భువనగిరి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద భువనగిరి మున్సిపల్ చైర్మన్ శ్రీమతి తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "బాబు జగ్జీవన్ రామ్ తన 50 ఏళ్ల రాజకీయ జీవితంలో రైతులు, కార్మికులు, దళితులు, బలహీన వర్గాల సంక్షేమం కోసం అవిశ్రాంతంగా కృషి చేశారు. 'పని చేయండి, సంఘటితంగా ఉండండి' అనే ఆయన నినాదం నేటికీ ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం. ఆయన ఆశయాలను కొనసాగించడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీ డెలిగేట్ తంగళ్లపల్లి రవికుమార్, దళిత సంఘాల నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు మరియు పలువురు అదిక సంఖ్యలో పాల్గొనీ జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు

# బాబు జగ్జీవన్ రామ్ త్యాగం మరవలేనిది : ఇంజ మహేష్ మాదిగ



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 06, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి** :యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 40వ వర్ధంతి పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించిన ఎంఈఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఇంజ మహేష్ మాదిగ ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ...భారత ఉప ప్రధానిగా రక్షణ శాఖ మంత్రిగా ఎన్నో బాధ్యతలు నిర్వహించి దళితుల అభ్యున్నతి కోసం కృషి చేశారన్నారు. డాక్టర్ బాబు జగ్ జీవన్ రామ్ సేవలు మరువలేనివి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్డీవో కృష్ణా రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్, బర్రె జాంగిర్, భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్, రేఖ బాబురావు, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు, దుబ్బ రామకృష్ణ మాదిగ, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, అన్ని దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఇష్టంతో చదవండి.. లక్ష్యాన్ని సాధించండి : ఎమ్మెల్యే జిఎంఆర్




**పటాన్చెరు, హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 06:** ఇష్టపడి చదివి.. క్రమశిక్షణతో ముందుకు సాగితే ఎంతటి లక్ష్యాన్ని అయినా సాధించవచ్చని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.సోమవారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిల్లా పరిషత్ బాలికల మరియు బాలుర ఉన్నత పాఠశాలలో ఎంకేవై ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పదవ తరగతి ప్రతిభావంతులకు నగదు పురస్కారల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా పటాన్చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచే సిన ఎంకేవై ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతిలో 500కు పైగా మార్కులు సాధించిన 30 మంది విద్యార్థులకు 5000 రూపాయల చొప్పున నగదు పురస్కారాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి జీవితంలో పదవ తరగతి అత్యంత కీలకమని అన్నారు. కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ విద్యాసంస్థల్లో నాణ్యమైన విద్యను అందిస్తూ భవిష్యత్తుకు బంగారు బాటను వేస్తున్నామని తెలిపారు. పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో అత్యాధునిక సౌకర్యాలతో పాటు ఆధునిక వసతులతో కూడిన భవనాలు నిర్మించి అందుబాటులోకి తేవడం జరిగిందని తెలిపారు. పటాన్చెరు కేంద్రంలో కేజీ నుండి పీజీ వరకు ప్రభుత్వ విద్యాసంస్థలు ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో నాణ్యమైన విద్యను అందించడం మూలంగా అడ్మిషన్లు సైతం దొరకని పరిస్థితులు ఏర్పడుతున్నాయని తెలిపారు. ప్రతి సంవత్సరం నియోజకవర్గం వ్యాప్తంగా 10వ తరగతి విద్యార్థులకు మానసిక వికాస శిక్షణ తరగతులతో పాటు విద్యార్థులను ప్రోత్సహించేలా కార్యక్రమాలు చేపట్టడం పట్ల మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మండల విద్యా శాఖ అధికారి నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు అశోక్, ప్రభాకర్, వెంకటేష్, రాజు, ఇమ్రాన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# ప్రపంచ జూనోసిస్ దినోత్సవం



ముఖ్య అతిథిగా పాల్గొన్న పశు వైద్య పశుసంవర్ధక శాఖ అధికారి డా॥బి. మల్లయ్య

ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా అవగాహన కల్పించిన పశుసంవర్ధక శాఖ

హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 06, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :

ప్రపంచ జూనోసిస్ డే సందర్భంగా పశువైద్యశాల కొత్తగూడెం నందు కుక్కలకు టిక వేయు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పశు వైద్య పశుసంవర్ధక శాఖ అధికారి డా॥బి. మల్లయ్య, సంచాలకులు డా॥ ఎం. రవీంద్రనాథ్ ధాగూర్ ప్రాంతీయ పశువైద్యనశాల ఇంచార్జ్ డా॥ వి సంతోష్, బుచ్చిబాబు ఈరు ఎల్ ఎస్ ఏ పశుగణన సహాయకుడు ఇబ్రహీం సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ జూనోసిస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని జంతువుల నుంచి మనుషులకు వ్యాపించే వ్యాధులపై ప్రజల్లో అవగాహన పెంచాలని పశుసంవర్ధక శాఖ పిలుపునిచ్చింది. జంతువులకు క్రమం తప్పకుండా టీకాలు వేయించడం, పరిశుభ్రత పాటించడం, అనారోగ్యంతో ఉన్న జంతువులకు వెంటనే వైద్య సేవలు అందించడం ద్వారా జూనోటిక్ వ్యాధులను నివారించవచ్చని అధికారులు తెలిపారు.రేబీస్, లెప్టోస్పిరోసిస్, ఏవియన్ ఇన్ఫ్లుయెంజా (బర్డ్ ఫ్లూ), క్షయవ్యాధి (ట్యూబర్క్యులోసిస్), నిపా వైరస్ వంటి వ్యాధులు జంతువుల నుంచి మనుషులకు సంక్రమించే అవకాశం ఉందని పేర్కొన్నారు. జంతువులను నిర్వహించే సమయంలో వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, పాలు, మాంసం, గుడ్లను సరిగా వండి తీసుకోవడం, పెంపుడు జంతువులకు క్రమం తప్పకుండా టీకాలు వేయించడం, అనుమానాస్పద లక్షణాలు కనిపిస్తే వెంటనే పశువైద్యులను సంప్రదించాలని సూచించారు. అనారోగ్య జంతువులలో సన్నిహిత సంబంధం. జంతువుల మలం, మూత్రం, లాలాజలం తాకడం కలుషిత నీరు, ఆహారం తీసుకోవడం కాటు వేయడం (కుక్క, పాము, ఎలుక మొదలైనవి) గాలుల ద్వారా వ్యాప్తం (తుమ్మడం, దగ్గడం)సరైన శుభ్రత లేకపోవడం టి.బి. క్షయ వ్యాధి) వైరస్ వల్ల వస్తుంది.కుక్క కాటు, పిల్లి, కోతి, నేయి వంటి జంతువుల ద్వారా వ్యాపిస్తుంది. లిలక్షణాలు:లి జ్వరం, తలనొప్పి, నీళ్లు చూసినా భయపడటం, మానసిక ఆందోళన, చివరికి మరణం. నివారణ: కుక్కలను వ్యాక్సీన్ చేయంచండి. కాటు తగిన వెంటనే వైద్యుడిని సంప్రదించండి. సాల్చేనెల్లోసిస్ లెప్ట్ లా బ్యాక్టీరియా వల్ల వస్తుంది. ఎలుకల మూత్రంతో కలుషితమైన నీరు, మట్టి ద్వారా వ్యాపిస్తుంది. లిలక్షణాలు:లి జ్వరం, తలనొప్పి, కండరాల నొప్పి, కళ్లు ఎరుపు, వాంతులు.లినివారణ:లి కలుషిత నీరు త్రాగకండి. కాళ్లు కు చెప్పులు ధరించండి, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచండి. బ్రుసెల్లా బ్యాక్టీరియా వల్ల వస్తుంది. పశువుల ద్వారా మనుషులకు వ్యాపిస్తుంది. **లక్షణాలు**:దీర్ఘకాలిక జ్వరం, చెమటలు, కీళ్ల నొప్పి, లిబలహీనతనివారణ:లి పశువులకు పరీక్షలు చేయించి నియంత్రించండి అని వారన్నారు.

# డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఆశయాలే జాతీయ సమైక్యతకు పునాది

**హైదరాబాద్ పల్స్, జూలై 06, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి:**

డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ 125వ జయంతి సందర్భంగా డోర్నకల్ పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో సోమవారం ఘనంగా జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించి, ఆయన దేశ సమగ్రత, జాతీయ సమైక్యత కోసం చేసిన విశిష్ట సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ, వ్యక్తిగత పదవులు, రాజకీయ ప్రయోజనాల కంటే దేశ ప్రయోజనాలకే అత్యున్నత ప్రాధాన్యం ఇచ్చిన మహానేత డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ అని కొనియాడారు. దేశ ప్రయోజనాలకు విరుద్ధంగా ఉందని భావించిన నెహ్రూ -- లియాకత్ ఒప్పందాన్ని వ్యతిరేకిస్తూ కేంద్ర మంత్రివర్గంలోని తన పదవికి రాజీనామా చేసి దేశభక్తికి నిదర్శనంగా నిలిచారని పేర్కొన్నారు. అనంతరం భారతీయ జనసంఘ్‌ను స్థాపించి జాతీయవాద రాజకీయాలకు బలమైన పునాది వేసి, అదే భావజాలం నేడు భారతీయ జనతా పార్టీ రూపంలో దేశవ్యాప్తంగా విస్తరించిందని వివరించారు. ఒకే దేశం – ఒకే రాజ్యాంగం – ఒకే జాతీయ పతాకం” అనే సిద్ధాంతంతో దేశ సమైక్యత కోసం ఆయన నిరంతరం పోరాడారని, ప్రత్యేక హోదా విధానాలను వ్యతిరేకిస్తూ జాతీయ ఐక్యత కోసం అహర్నిశలు కృషి చేశారని నాయకులు గుర్తు చేశారు. దేశ సమగ్రత కోసం ఆయన చేసిన త్యాగాలు, చూపిన మార్గం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు. డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఆచరణలోకి తీసుకువస్తూ దేశాభివృద్ధి, జాతీయ భద్రత, సమైక్యతకు ప్రాధాన్యం ఇస్తోందని నాయకులు తెలిపారు. ప్రతి కార్యకర్త ఆయన ఆశయాలను



ప్రజల్లోకి తీసుకెళ్లి జాతీయ చైతన్యాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యుడు వ్యాస్ లక్ష్మీనారాయణ, టౌన్ ప్రధాన కార్యదర్శి వేణు కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి హనుమంతు, మాజీ జిల్లా మైనారిటీ అధ్యక్షుడు రెహమాన్, బూత్ అధ్యక్షులు నాగరాజు, కృష్ణవేణి, సురేష్ నెత్తికొప్పుల, పండరినాథ్ లడ్డా, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

## ఎనిమిది మండలాలకు చెందిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ....

హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 06, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆలేరు నియోజకవర్గంలోని ఎనిమిది మండలాలకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మొత్తం 261 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ, ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల ప్రయోజనాలు పారదర్శకంగా చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ఏ సంక్షేమ పథకంలోనూ ఒక్క రూపాయి కూడా ఎవరికీ ఇవ్వాల్సిన అవసరం లేదని, మధ్యవర్తులను నమ్మవద్దని ప్రజలకు సూచించారు. అర్హత ఉన్న ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు నేరుగా అందేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని స్పష్టం చేశారు.ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా తమ దృష్టికి తీసుకురావాలని, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రతి అర్హుడికి చేరవేయడమే తమ బాధ్యతగా భావిస్తున్నామని బీర్ల ఐలయ్య తెలిపారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అందుతున్న ఆర్థిక



సహాయం అనేక కుటుంబాలకు క్లిష్ట సమయంలో గొప్ప ఊరటనిస్తోందని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం

**పటాన్చెరులో ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే జిఎంఆర్**



**పటాన్ చెరు, హైదరాబాద్ పల్స్ న్యూస్, జులై 06:** భారత మాజీ ఉప ప్రధాని, దేశంలో సామాజిక న్యాయ సాధనకు అవిరళ కృషి చేసిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతిని పురస్కరించుకుని సోమవారం పటాన్చెరు పట్టణంలోని ఆయన కాంస్య విగ్రహానికి స్థానిక మాజీ ప్రతినిధులు, పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో సామాజిక న్యాయం, సమానత్వం కోసం జీవితాంతం పోరాడిన మహానేత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు బిక్షపతి, శంకర్, వెంకటేష్, బల్వంత్, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, వివిధ సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన బీర్ల ఐలయ్య



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 06, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండలం దూదివెంకటాపురం గ్రామ లబ్ధిదారులు బీమగాని నరేష్ కి సిఎంఆర్ఎఫ్ చెక్కును ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాజపేట మండల అధ్యక్షుడు నమిలే మహేందర్ గౌడ్, రాష్ట్ర కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి బుడగ పెంటయ్య గౌడ్, జిల్లా కార్యదర్శి ఇంజ నరేష్, దూదివెంకటాపురం గ్రామ సర్పంచ్ నడిమింటి నరేష్, గ్రామ శాఖ అధ్యక్షులు మంగ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ రిపోర్టర్ చంద్రం పార్థివదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 06, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలానికి చెందిన ప్రజాతంత్ర సీనియర్ రిపోర్టర్ ఎం.చంద్రం అనారోగ్యంతో మృతి చెందడం పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వీర రెడ్డిపల్లి గ్రామంలోని వారి స్వగృహంలో చంద్రం పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం బాధిత కుటుంబానికి తన వంతుగా ఆర్థిక సహాయం అందజేసి, ఈ క్లిష్ట సమయంలో తాము కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, “రిపోర్టర్ చంద్రం మృతి ఎంతో బాధాకరం ఎక్కడ కలిసినా ఆప్యాయంగా పలకరించి, మంచి మనసుతో సూచనలు చేసే వ్యక్తిగా ఆయన అందరి మన్ననలు పొందారు. జర్నలిజం పట్ల నిబద్ధతతో పనిచేసిన ఆయన మరణం తుర్కపల్లి మండల మీడియా రంగానికి తీరని లోటు భగవంతుడు వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని, వారి కుటుంబ సభ్యులకు, అండగా ఉంటామని, ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని కోరుకుంటున్నాను” అని అన్నారు.

## ఎమ్మెల్యే ను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నూతన మండల అధ్యక్షుడు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 06, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :** బూర్గంపాడు మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన పోలేపల్లి సుధాకర్ రెడ్డి పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మణుగూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పోలేపల్లి సుధాకర్ రెడ్డికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేయాలని, ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుండాలని సూచించారు. బూర్గంపాడు మండలంలో పార్టీ మరింత బలోపేతం కావడానికి, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు నూతన బాధ్యతలను విజయవంతంగా నిర్వహించాలని ఆకాంక్షిస్తూ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శుభాభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య నాయకులు, మండల ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో అండగా స్నేహితులు.. అజ్మీర రవిని పరామర్శించిన పదో తరగతి మిత్రబృందం



**హైదరాబాద్ పల్స్, జూలై 06, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి :** డోర్నకల్ మండలం దుబ్బతండాకు చెందిన అజ్మీర రవి ఇటీవలే కాలుకు గాయమై వైద్యుల సూచన మేరకు విశ్రాంతి తీసుకుంటూ చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఆయన పదో తరగతి మిత్రులు సోమవారం మహేష్, నవీన్, జానీ, వెంకటేష్ రవి నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రవికి ధైర్యం చెప్పిన స్నేహితులు, మనోధైర్యాన్ని కోల్పోకుండా చికిత్సపై పూర్తి దృష్టి పెట్టాలని సూచించారు. త్వరలోనే సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకుని మునుపటిలాగే అందరితో కలిసి ఉండాలని ఆకాంక్షించారు. కష్టసమయంలో తోడుగా నిలవడమే నిజమైన స్నేహానికి గుర్తని వారు పేర్కొన్నారు. స్నేహితుల ఆప్యాయ పరామర్శకు అజ్మీర రవి, ఆయన కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## కొంపల్లి బీజేపీ ఆధ్వర్యంలో డా. శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు



**కుత్బుల్లాపూర్, జులై 06, హైదరాబాద్ పల్స్ న్యూస్ :** భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు, జాతీయవాది డా. శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి పురస్కరించుకుని మేడ్చల్ అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు ఆదిరెడ్డి రాజిరెడ్డి ముఖ్య అతిథిగా, కొంపల్లి డివిజన్ బీజేపీ అధ్యక్షుని వారి చిత్రపటానికి నివాళులు అర్పించాను ఈ సందర్భంగా భారత జాతి ఐక్యతకు వారు చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర మహిళా నాయకురాలు సరిత రావు, జిల్లా నాయకులు శివాజీ రాజు, శంకర్ నాయక్, అశోక్, కొంపల్లి బీజేపీ నాయకులు నర్సింహ, శ్రీనివాస్, దుర్గా, మాధురి, ఉప్పరి మహేందర్, అశ్విన్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ తల్లి మహోత్సవాలు.. యాదవుల సంస్కృతి, ఆత్మగౌరవానికి చారిత్రక వేదిక

### ఘనంగా ముగిసిన వేడుక ఆకట్టుకున్న డీఎస్ శ్రీనివాస్ యాదవుల వేషధారణ

**హైదరాబాద్ పల్స్, జూలై 06, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి:** మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ పట్టణంలో శ్రీశ్రీశ్రీ గంగమ్మ తల్లి, పోతురాజు స్వామి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించబడి భక్తి, సంప్రదాయం, సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలిచాయి. వేలాది మంది భక్తుల సమక్షంలో జరిగిన ఈ వేడుకలు యాదవ సమాజం పూర్వీకుల నుంచి వారసత్వంగా అందుకున్న ఆచారాలు, విశ్వాసాలు, సంస్కృతిని భావితరాలకు అందించే మహత్తర వేడుకగా గుర్తింపు పొందాయి. గంగమ్మ తల్లి ఆరాధన యాదవుల ఆధ్యాత్మిక విశ్వాసానికి మాత్రమే కాకుండా, వారి జీవన విధానం, గ్రామీణ సంస్కృతి, సామాజిక బంధాలకు ప్రతీకగా భావించబడుతుంది. అందుకే డోర్నకల్‌లో నిర్మించిన గంగమ్మ తల్లి ఆలయం ఒక దేవాలయంగా మాత్రమే కాకుండా, యాదవుల ఐక్యత, ఆత్మగౌరవం, సాంస్కృతిక వారసత్వానికి శాశ్వత చిహ్నంగా నిలుస్తోందని



భక్తులు పేర్కొన్నారు. మహోత్సవాల విజయవంతమైన నిర్వహణలో డీఎస్ శ్రీనివాస్ యాదవ్ విశేష సేవలందించారు. ఆలయ నిర్మాణం నుంచి ప్రతిష్ఠా కార్యక్రమాల ముగింపు వరకు ప్రతి ఏర్పాటును స్వయంగా పర్యవేక్షిస్తూ, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అంకితభావంతో పనిచేశారు. సంప్రదాయ యాదవ వేషధారణలో పాల్గొని యువతకు తమ మూలాలను, సంస్కృతిని మరువకూడదనే సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా డీఎస్ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ, “గంగమ్మ తల్లి ఆలయం మన విశ్వాసానికి మాత్రమే కాదు, మన సమాజ ఐక్యతకు, పూర్వీకుల వారసత్వానికి ప్రతీక. మన సంప్రదాయాలను కాపాడి భావితరాలకు అందించడం ప్రతి యాదవుడి బాధ్యత. సమాజం కలిసికట్టుగా ఉంటేనే మన సంస్కృతి చిరస్థాయిగా నిలుస్తుంది” అని అన్నారు. ఆలయ నిర్మాణానికి సహకరించిన దాతలు, సేవాదారులు, ఆలయ కమిటీ సభ్యులు, అధికారులు, మీడియా ప్రతినిధులు, భక్తులందరికీ ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. మహోత్సవాల సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజలు, బోనాల ఊరేగింపులు, మంగళవాయిద్యాలు, అన్నదాన కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. డోర్నకల్‌లో గంగమ్మ తల్లి ఆలయం ఇకపై యాదవుల ఆధ్యాత్మిక విశ్వాసానికి మాత్రమే కాకుండా, సంస్కృతి, సంప్రదాయం, ఆత్మగౌరవం, సామాజిక ఐక్యతకు శాశ్వత స్ఫూర్తి కేంద్రంగా నిలవనుందని పలువురు భక్తులు, ప్రముఖులు అభిప్రాయపడ్డారు.

## వాసాలమర్రి గ్రామాన్ని రోల్ మోడల్ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యం..

**ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**

**త్వరలో వాసాలమర్రి గ్రామానికి రానున్న సీఎం రేవంత్ రెడ్డి**

**వెల్లడించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**

**ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**

హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 06, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : యాదాద్రి భువనగిరి జిల్లా, తుర్కపల్లి మండలం, వాసాలమర్రి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సోమవారం ఉదయం మార్నింగ్ వాక్ నిర్వహించి గ్రామంలోని అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ మార్నింగ్ వాక్‌లో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొని గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. మార్నింగ్ వాక్ సందర్భంగా గ్రామంలోని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతి, ప్రభుత్వ పాఠశాల నిర్మాణ పనులు, డ్రైనేజీ





వ్యవస్థ, విద్యుత్ సౌకర్యాలు, సీసీ రోడ్ల నిర్మాణం, ఇతర మౌలిక వసతులపై అధికారులు, స్థానిక ప్రజలతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. వాసాలమర్రి గ్రామాన్ని అన్ని విధాలుగా ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతోందని తెలిపారు. ఈ నెలలో ఇందిరమ్మ ఇళ్ల సామూహిక గృహప్రవేశ కార్యక్రమం నేపథ్యంలో వాసాలమర్రి గ్రామాన్ని రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచే విధంగా అభివృద్ధి చేస్తున్నామని



తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వాసాలమర్రి గ్రామంలో పర్యటించనున్నట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి పర్యటనకు ముందే గ్రామంలోని అన్ని అభివృద్ధి పనులను పూర్తి చేసి, ప్రజలకు అవసరమైన ప్రతి మౌలిక సదుపాయం అందుబాటులో ఉండేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సూచించారు

## పార్టీలకతీతంగా ప్రజా ఉద్యమాన్ని ఉధృతం చేద్దాం..!

**డంపింగ్ యార్డ్ జీవో రద్దుకు ఊరు-వాడ-తండా ఒక్కటై పోరాడాలి**

**కోడిచర్ల తండా వార్డు సభ్యులు బిచ్య నాయక్ పిలుపు**

**హైదరాబాద్ పల్స్, జులై 07, షాద్నగర్ :** డంపింగ్ యార్డ్ కోసం ప్రభుత్వం జారీ చేసిన జీవోను వెంటనే రద్దు చేయాలని, ఈ సమస్యను రాజకీయాలకు అతీతంగా ప్రజా ఉద్యమంగా మార్చాల్సిన అవసరం ఉందని కోడిచర్ల తండా వార్డు సభ్యులు బిచ్య నాయక్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అన్ని రాజకీయ పార్టీల ముఖ్య నాయకులు ఒక్కసారి ఆత్మపరిశీలన చేసి, ప్రజల ఆరోగ్యం, భూములు, భవిష్యత్తు కోసం పార్టీ భేదాలను పక్కనపెట్టి ఒకే వేదికపైకి రావాలని కోరారు. ప్రజల సమస్యలపై ఐక్యంగా పోరాడటం ప్రతి ప్రజాప్రతినిధి, ప్రతి రాజకీయ నాయకుడి బాధ్యత అని అన్నారు. విడివిడిగా పార్టీలు చేసే నిరసనలతో ప్రభుత్వం పెద్దగా స్పందించదని, కానీ అన్ని పార్టీల నాయకులు, రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, ప్రజా సంఘాలు, గ్రామ పెద్దలు కలిసి ఒకే స్వరంతో ఉద్యమిస్తే ప్రభుత్వం ప్రజల నిర్ణయాన్ని గౌరవించక తప్పదన్నారు. ఇది



రాజకీయ పోరాటం కాదు... ప్రజల అస్తిత్వాన్ని కాపాడే ఉద్యమం. అన్ని పార్టీల ముఖ్య నాయకులు వ్యక్తిగత, రాజకీయ విభేదాలను పక్కనపెట్టి ప్రజల కోసం ఒకే వేదికపైకి రావాలి. ప్రజల ఐక్యతే ప్రభుత్వాన్ని నిర్ణయం మార్చేలా చేస్తుంది. డంపింగ్ యార్డ్ జీవో రద్దు అయ్యే వరకు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేద్దాం అని బిచ్య నాయక్ పిలుపునిచ్చారు.

## ధర్మరక్షణ అందరి బాధ్యత...!

- **మహామండలేశ్వర్ సిద్దేశ్వరానందగిరి**
- **బర్దిపూర్ చేరుకున్న “శంకర వైభవం” రథయాత్ర**
- **రథయాత్రకు ఘన స్వాగతం**
- **దేశవ్యాప్తంగా ఆధ్యాత్మిక చైతన్యానికి ప్రచారం**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 06, జహీరాబాద్ :** ధర్మకాండ–కర్మకాండలను సమన్వయం చేసి భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలకు శాశ్వత పునాదులు వేసిన మహోన్నతులు జగద్గురు ఆదిశంకరాచార్యులని తెలుగు రాష్ట్రాల మహామండలేశ్వర్, సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం బర్దిపూర్ శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమ పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ 1008 వైరాగ్య శిఖామణి అవధూతగిరి మహారాజ్, డాక్టర్ సిద్ధేశ్వరానందగిరి స్వామి, ఆధ్యాత్మికవేత్త రాచయ్య స్వామి పేర్కొన్నారు. శ్రీ వేదభారతి, దత్తగిరి ఆశ్రమం, భారతీయం, సప్తవర్ణ ట్రస్టుల ఆధ్వర్యంలో తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర సహా దేశంలోని పలు ప్రాంతాల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని విస్తరించే లక్ష్యంతో నిర్వహిస్తున్న “ఆదిశంకరాచార్య వైభవం” రథయాత్రను ఈ ఏడాది ఏప్రిల్ 21న హైదరాబాద్‌లోని తాడ్‌బండ్ హనుమాన్ దేవాలయంలో రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు, పీఠాధిపతుల సమక్షంలో ప్రారంభించిన విషయం తెలిసిందే. వివిధ ప్రాంతాల్లో ప్రచారం నిర్వహిస్తూ వస్తున్న రథయాత్ర ఆదివారం రాత్రి బర్దిపూర్ శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమానికి చేరుకుంది. సోమవారం ఉదయం గ్రామస్తులు, భక్తులు రథయాత్రకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆదిశంకరాచార్యుల విగ్రహాన్ని అలంకరించిన పల్లకిలో ఊరేగింపుగా తీసుకెళ్లారు. వేదమంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల నడుమ శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆనందగిరి మాత, నందినిగిరి మాత,





గూటూరు రమేష్ పాటిల్, గొల్ల నరసింహులు, బోయిని ఎల్లన్న, కోట వెంకటేశం, గణేష్ స్వామి, శ్రీపాద్ వైదిక పాఠశాల విద్యార్థులు, భక్తులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల సత్వర పరిష్కారానికి వేదికగా ప్రజావాణి కార్యక్రమం

**ఫిర్యాదుదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్న జిల్లా ఎస్పీ.**

**ప్రతి ఫిర్యాదుపై నిష్పక్షపాత విచారణ జరిపి సత్వర న్యాయం అందించాలని అధికారులకు ఆదేశాలు.**

**జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి**

**జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్.**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 06, సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:**
జిల్లా ప్రజల సమస్యల సత్వర పరిష్కారానికై ప్రతి సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో సోమవారం నాడు ఎస్పీ పరితోష్ పంకజ్, ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఫిర్యాదుదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను ఓపికగా విని, సంబంధిత అంశాలపై స్థానిక ఎస్.హెచ్.ఓ లతో ఫోన్ ద్వారా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా విచారణ జరిపి, బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, మీ సమస్యలకు స్థానిక పోలీస్ స్టేషన్‌లలో పరిష్కారం దొరకనప్పుడు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి సేవలు వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు. ప్రజావాణి ద్వారా అందిన ప్రతి ఫిర్యాదులపై జిల్లా పోలీసు కార్యాలయం నుండి ప్రత్యేక పర్యాయవేక్షణ కొనసాగుతుందని, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని ఎస్పీ తెలిపారు. ప్రజలకు త్వరితగతిన, పారదర్శకంగా న్యాయం అందించడమే సంగారెడ్డి జిల్లా పోలీసు శాఖ లక్ష్యమని ఎస్పీ పేర్కొన్నారు.

# అనాథల అశీస్సులే అమూల్యమైన జన్మదిన బహుమతి

**అనాథల ఆనందంలో తన జన్మదినాన్ని చూసుకున్న యువ జర్నలిస్టు కొప్పుల సతీష్**

**250 మంది నిరాశ్రయులకు పండ్లు పంపిణీ**

**హైదరాబాద్ పల్స్, జూలై 06, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి :**
సమాజంలో పుట్టినరోజు వేడుకలు అంటే భారీ కేకులు, ఖరీదైన బహుమతులు, ఆడంబరమైన పార్టీలు అనే భావన బలపడుతున్న ఈ రోజుల్లో, డోర్నకల్ మండలం వెన్నారం గ్రామానికి చెందిన యువ జర్నలిస్టు కొప్పుల సతీష్ తన జన్మదినాన్ని సోమవారం పూర్తిగా భిన్నంగా నిర్వహించి అందరి ప్రశంసలు అందుకున్నారు. తన సంతోషాన్ని తన కుటుంబంతో మాత్రమే కాకుండా సమాజంలో ఆప్యాయత కోసం ఎదురుచూస్తున్న అనాథలు, నిరాశ్రయులతో పంచుకుంటూ ఖమ్మం నగరంలోని అన్నం ఫౌండేషన్ ద్వారా సుమారు 250, మంది అనాథలు, నిరాశ్రయులకు పండ్లు పంపిణీ చేసి మానవత్వానికి సజీవ ఉదాహరణగా నిలిచారు. ఒకవైపు జీవితంలో ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ ప్రేమ, ఆదరణ, ఆప్యాయత కోసం ఎదురుచూస్తున్న అనాథలు... మరోవైపు పుట్టినరోజు అనే ఆనందకరమైన సందర్భం. ఈ రెండింటినీ ఒకే వేదికపై కలిపి, "ఇతరుల ముఖంలో చిరునవ్వు పూయించడమే జీవితంలో గొప్ప వేడుక" అనే సందేశాన్ని కొప్పుల సతీష్ తన చేతల ద్వారా సమాజానికి అందించారు. అనాథల చిరునవ్వులు, వృద్ధుల ఆశీస్సులు, నిరాశ్రయుల కృతజ్ఞతాభావం... ఇవే తనకు లభించిన అత్యంత విలువైన జన్మదిన కానుకలని ఆయన పేర్కొన్నారు. క్షణిక ఆనందాన్ని ఇచ్చే ఆడంబరాల కంటే, జీవితాంతం గుర్తుండిపోయే సేవా కార్యక్రమాలే మనిషికి నిజమైన సంతృప్తిని అందిస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా కొప్పుల సతీష్ మాట్లాడుతూ, "సమాజం మనకు ఎంతో ఇచ్చింది. ఇప్పుడు మన వంతుగా సమాజానికి తిరిగి ఇవ్వాల్సిన సమయం వచ్చింది. పుట్టినరోజు అనేది కేవలం వయసు పెరిగిన రోజు కాదు... ఒక మంచి పని చేసి మరొకరి జీవితంలో వెలుగు నింపే అవకాశం. ఆకలితో ఉన్నవారికి ఆహారం, ఒంటరిగా ఉన్నవారికి ఆప్యాయత, అవసరంలో ఉన్నవారికి చేయూత అందించడమే అసలైన మానవత్వం. ప్రతి ఒక్కరూ తమ జీవితంలోని ప్రత్యేక రోజులను సేవా కార్యక్రమాలకు అంకితం చేస్తే సమాజం మరింత అందంగా మారుతుంది" అని అన్నారు. కొప్పుల సతీష్ చేపట్టిన ఈ సేవా కార్యక్రమం స్థానిక ప్రజలు, సామాజిక కార్యకర్తలు, యువతను విశేషంగా ఆకట్టుకుంది. సమాజం కోసం ఆలోచించే యువత పెరగాలని, సేవా కార్యక్రమాలను జీవితంలో భాగంగా మార్చుకోవాలని వారు ఆకాంక్షించారు. పుట్టినరోజు అంటే కేవలం సంబరం కాదని, బాధలో ఉన్న వారి జీవితాల్లో ఆశను నింపే అవకాశమని ఆయన నిరూపించారని ప్రశంసించారు. ఆడంబరాల కోసం ఖర్చు చేసే వేలాది రూపాయలు ఒక్కరోజు ఆనందాన్నే ఇస్తాయి. కానీ అదే మొత్తాన్ని అవసరంలో ఉన్న వారి కోసం వెచ్చిస్తే, వారి జీవితాల్లో చిరస్థాయిగా నిలిచే ఆనందాన్ని అందించవచ్చనే సందేశాన్ని ఈ సేవా కార్యక్రమం సమాజానికి స్పష్టంగా తెలియజేసింది. ఈ కార్యక్రమంలో మంద ప్రకాష్, సక్రాం, పిట్టల వెంకన్న, మహేష్ తదితరులు పాల్గొని సేవా కార్యక్రమానికి తమ వంతు సహకారం అందించారు.





# దూలపల్లిలో నకిలీ ఓఆర్‌సీలతో భారీ భూకబ్జా ఆరోపణలు..!

**నకిలీ ఓఆర్‌సీలతో 5 ఎకరాలకు పైగా కబ్జా చేస్తున్నారన్న బాధిత కుటుంబం**

**కుత్బుల్లాపూర్, జూలై 06, హైదరాబాద్ పల్స్ న్యూస్ :**
కుత్బుల్లాపూర్ దూలపల్లి డివిజన్ పరిధిలోని సర్వే నంబర్ 159లో రాజకీయ అండదండలతో భారీగా భూకబ్జాకు పాల్పడుతున్నారని మస్కూరి బాలయ్య, మస్కూరి ముత్తయ్య కుటుంబం ఆరోపించారు. బాధితుల కథనం ప్రకారం సర్వే నంబర్ 159లో మస్కూరి కుటుంబానికి మొత్తం 5 ఎకరాల 9 గుంటల భూమి ఉంది. 1981లో ఈ భూమికి ఓఆర్‌సీ నంబర్ ఏం/132/75 ఉంది. 1996లో ముత్తయ్య తన 2 ఎకరాల 30 గుంటలను, బాలయ్య 2 ఎకరాల 09 గుంటలను సీతారామరాజుకు జీపీఏ ఇచ్చారు. సీతారామరాజు ఆ జీపీఏ ఆధారంగా కొంత భూమిని ప్లాట్లు చేసి విక్రయించారు. అయితే ఆ తర్వాత సీతారామరాజు తన భార్య హైమావతికి, అల్లుడు అజయ్‌కు నకిలీ సేల్ డీడ్ రిజిస్టర్ చేశారని ఆరోపించారు. ఈ నకిలీ సేల్ డీడ్ ఆధారంగా జె/3712/96 నంబర్‌తో మరో నకిలీ ఓఆర్‌సీ తీసుకున్నారు. దీంతో "న్యూ స్టీల్ సిటీ" వెంచర్ పేరుతో భూమిని విక్రయించారు 2023లో ఆ ఓఆర్‌సీని రద్దు చేసినా ఇప్పటికీ నకిలీ పత్రాలతో మస్కూరి కుటుంబానికి చెందిన భూమిని కబ్జా చేస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.






**ఇనాం చట్టం ఉల్లంఘన:**
1973లోపు రికార్డు ఉన్న వారికే ఓఆర్‌సీ ఇవ్వాలని ఇనాం చట్టం చెబుతోందని, కానీ కొందరు అధికారులు డబ్బుకు ఆశపడి నిజమైన రైతులను మోసం చేస్తున్నారని మస్కూరి కుటుంబం ఆరోపించింది.

**మా డిమాండ్:**
వెంటనే రెవెన్యూ అధికారులు, జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని కబ్జా కోర్ల నుండి తమను కాపాడాలని, నకిలీ పత్రాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని బాధిత కుటుంబం కోరింది. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

# బాబూ జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం : శ్రీ గణేష్

## పికెట్‌లోని బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి నివాళులు

**పికెట్, జూలై 06, హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :**
భారత మాజీ ఉపప్రధాని, నవభారత నిర్మాత, నిరుపేదలు మరియు వెనుకబడిన వర్గాల ఆశాజ్యోతి బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పికెట్ లోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ దేశ రాజకీయాల్లో, సమాజ సేవలో బాబూ జగ్జీవన్ రామ్ అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. సమాజం లో అణగారిన, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, వారి హక్కుల కోసం జగ్జీవన్ రామ్ జీవితాంతం పోరాడారని ఎమ్మెల్యే గుర్తుచేశారు. కేంద్ర మంత్రిగా, దేశ ఉపప్రధానిగా ఆయన చేపట్టిన పదవులకు వన్నె తెచ్చారని, ముఖ్యంగా వ్యవసాయ శాఖ మంత్రిగా దేశంలో హరిత విప్లవానికి శ్రీకారం చుట్టి అన్నపూర్ణగా మార్చడంలో ఆయన పాత్ర మరవలేనిదని కొనియాడారు. బాబూ జగ్జీవన్ రామ్ జీవితం, ఆయన ఆశయాలు నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకమని.. ఆయన చూపిన బాటలో నడుస్తూ, సమాజంలో సమానత్వం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ తో పేదలకు భరోసా.....!

**- చెక్కులు పంపిణి చేసిన మున్సిపల్ ఛైర్మన్, నాయకులు**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 06, జహీరాబాద్ :**
కోహిర్ పట్టణంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. కోహిర్ మున్సిపల్ ఛైర్మన్ ఎం.అశోక్ మున్సిపల్ కౌన్సిలర్లు, జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ డాక్టర్. ఏ. చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొన్న కుటుంబాలకు ఈ ఆర్థిక సహాయం పెద్ద ఉపశమనంగా నిలిచింది అన్నారు. కోహిర్ పట్టణానికి చెందిన లబ్ధిదారులకు చెక్కులను అందజేయడం జరిగింది అన్నారు. వైద్య చికిత్సల భారాన్ని భరించలేక ఇబ్బందులు పడుతున్న పేద మధ్యతరగతి కుటుంబాలకు ఈ సహాయం ఎంతో ఉపయోగకరంగా మారింది అని తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అత్యవసర వైద్య అవసరాలకు తక్షణ సహాయం అందించడం ద్వారా అనేక కుటుంబాలకు భరోసా కల్పిస్తున్నామని తెలిపారు. ప్రజల ఆరోగ్యం, సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వం భవిష్యత్తులో కూడా అవసరమున్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 06, జహీరాబాద్:**
కోహిర్ పట్టణంలో మున్సిపల్ ఛైర్మన్ ఎం. అశోక్ జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చంద్రశేఖర్ కోహిర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సువర్ణ మల్లన్న పాటిల్, పట్టణ అధ్యక్షులు ఎండీ. ముజాఫర్ ఆధ్వర్యంలో సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. రైతు భరోసా నిధులు విడుదల చేసిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కోహిర్ మున్సిపల్ ఛైర్మన్ అశోక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి అన్నారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలను అమలు చేస్తుందని తెలిపారు. రైతు భరోసన్నిధులు విడుదల చేసినందుకు రైతుల పక్షాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ గ్రామాల సర్పంచ్ లు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హనుమంతరావుని పరామర్శించిన తంగళ్లపల్లి రవికుమార్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 06, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** ఆరోగ్య సమస్యల కారణంగా హైదరాబాద్ లోనీ (ఎ.ఐ.ఎన్.యు) హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న రాజ్యసభ సభ్యులు, బీసీ ప్రభుత్వ సలహాదారు, మాజీ పీసీసి అధ్యక్షులు వి.హనుమంతరావు ని పీసీసి డెలిగేట్ తంగళ్లపల్లి రవికుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా హనుమంతరావు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించానాని తెలిపారు. హనుమంతరావు త్వరలోనే పూర్తిగా కోలుకొని ప్రజా సేవలో పాల్గొనాలని అందరూ కోరుకుంటున్నామని తెలిపారు. పీసీసి డెలిగేట్ తంగళ్లపల్లి రవికుమార్ వెంట ఏనుగు ధర్మ రెడ్డి, షరీఫ్ భాయ్ మొహమ్మద్ రఫీఉద్దీన్, హమీద్ రాజు తదితరులు పాల్గొన్నారు

## భారతరత్న డాక్టర్. బాబు జగ్జీవన్ రామ్ సేవలు ఎనలేనివి.....!

**- కోహిర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సువర్ణ మల్లన్న పాటిల్**

**- కార్యక్రమంలో పాల్గొన్న తాజా మాజీ జడ్పీటీసీ జి. రాందాస్**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 06, జహీరాబాద్:**
దళితుల ఆశాజ్యోతి, రైతుల నాయకుడు, రాజ్యాంగ నిర్మాత, మాజీ ఉప ప్రధాని భారతరత్న బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా కోహిర్ మండలంలోని చింతల్ ఘాట్ చౌరస్తాలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కోహిర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సువర్ణ మల్లన్న పాటిల్, తాజా మాజీ జడ్పీటీసీ జి. రాందాస్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... స్వాతంత్ర్య సమరయోధుడిగా సామాజిక సమానత్వం కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు బాబూజీ అని భూమి దున్నేవాడికే భూమి అనే నినాదంతో పేదల జీవితాల్లో వెలుగు నింపారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలనను ముందుకు తీసుకెళ్తాము. బాబూజీ ఆశయ సాధనే మన లక్ష్యం పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ జడ్పీటీసీ జి. రాందాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇక్బాల్, కవేలి కృష్ణ, ఉప సర్పంచ్ మొహమ్మద్ ఖలీల్, అశోక్, పూర్మే రవి, తదితరులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డ పెళ్లిలకు వివాహ కానుకలను అందజేసిన బీర్ల ఫౌండేషన్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 06, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలో నిరుపేద ఆడబిడ్డ పెళ్లిలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో, బీర్ల ఫౌండేషన్ చైర్ పర్సన్ బీర్ల అనిత ఆధ్వర్యంలో వివాహ కానుకలను అందజేయడం జరిగింది. రాజపేట మండలం కొన్ రేడ్డి చెరువు గ్రామానికి చెందిన కర్రె కవిత నర్సింగరావు కూతురు వివాహానికి బీర్ల ఫౌండేషన్ చైర్ పర్సన్ బీర్ల అనిత వివాహ కానుక సహాయం అందజేశారు. తుర్కపల్లి మండలం చిన్న లక్ష్మపురం గ్రామానికి చెందిన దుబల సుమతి రామచంద్రారెడ్డి కూతురు వివాహానికి బీర్ల ఫౌండేషన్ చైర్ పర్సన్ బీర్ల అనిత వివాహ కానుక అందజేశారు. తుర్కపల్లి మండలం తిరుమలపురం గ్రామానికి చెందిన మల్లె బోయిన కనకమ్మ రాజు యాదవ్ కూతురు వివాహానికి బీర్ల ఫౌండేషన్ చైర్ పర్సన్ బీర్ల అనిత వివాహ కానుక అందజేశారు. మూటకొండూరు మండలం చందపల్లి గ్రామానికి చెందిన క్యాస గల్ల సుగుణమ్మ గురువయ్య, క్యాసగల్ల అయిలమ్మ- నరసయ్య కూతురు వివాహానికి వివాహ కానుక అందజేశారు. మూటకొండూరు మండలం చామాపూర్ గ్రామానికి చెందిన వల్లాల ఉపేంద్ర ఉప్పలయ్య కూతురు వివాహానికి బీర్ల ఫౌండేషన్ చైర్ పర్సన్ బీర్ల అనిత వివాహ కానుక సహాయం అందజేశారు. యాదగిరిగుట్ట మండలం మల్లాపూర్ గ్రామానికి చెందిన ఓగ్గు శ్రీలత బీరు మల్లయ్య కూతురు వివాహానికి బీర్ల ఫౌండేషన్ చైర్ పర్సన్ బీర్ల అనిత వివాహ కానుక అందజేశారు..

## ఆరోగ్యకర జీవన విధానానికి యోగ : ముద్దం

### తన నివాసంలో యోగ కేంద్రం ఏర్పాటు



**ఓల్డ్ బోయినపల్లి, జూలై 06,హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :**
ఓల్డ్ బోయిన్‌పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ నివాసంలో ఏర్పాటు చేసిన యోగ కేంద్రంలో ఆయన స్వయంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ యోగా గురువు మల్లికార్జున గురూజీ ఆధ్వర్యంలో యోగ సాధన నిర్వహించారు. యోగ ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలని గురూజీ సూచించారు. ప్రతి రోజూ ఉదయం 5:30 గంటలకు నిర్వహించే ఈ యోగ శిక్షణలో పాల్గొనదలిచిన వారు, మహిళలు అందరూ విచ్చేసి యోగ సాధనలో భాగస్వాములు కావాలని ముద్దం నరసింహ యాదవ్ ఆహ్వానించారు. ఆరోగ్యకరమైన జీవితానికి యోగను అలవాటు చేసుకుందామని ఆయన పిలుపునిచ్చారు.

# ఆర్థిక విజ్ఞానంతోనే కుటుంబ భవిష్యత్తుకు భరోసా

**హైదరాబాద్ పల్స్, జూలై 06, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి :**
మహబూబాబాద్ జిల్లా కురవి మండలం ఉప్పరగూడెం గ్రామంలో సోమవారం వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఆధ్వర్యంలో, జాతీయ వ్యవసాయ గ్రామీణాభివృద్ధి బ్యాంకు సహకారంతో గ్రామీణ ప్రజలకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామస్థులకు బ్యాంకింగ్ సేవల వినియోగం, పొదుపు అలవాటు, ప్రభుత్వ బీమా పథకాల ప్రయోజనాలపై అధికారులు సమగ్రంగా వివరించారు. ఈ సందర్భంగా బ్యాంకు శాఖ మేనేజర్ శ్రీమతి సింధు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బ్యాంకు ఖాతాలను సక్రమంగా నిర్వహించుకోవడంతో పాటు క్రమం తప్పకుండా పొదుపు చేయడం ద్వారా భవిష్యత్తును ఆర్థికంగా భద్రపరచుకోవచ్చని అన్నారు. జీవిత బీమా, ప్రమాద బీమా పథకాలతో పాటు ఖాతాదారుల వివరాల నవీకరణ, రైతులు, మహిళలు, స్వయం ఉపాధి పొందే వారికి అందుబాటులో ఉన్న రుణ సదుపాయాల గురించి అవగాహన కల్పించారు. ఉప్పరగూడెం గ్రామ సర్పంచ్ సురేష్ మాట్లాడుతూ గ్రామీణ ప్రజలు బ్యాంకింగ్ సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకొని ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందాలని సూచించారు. బ్యాంకు ఫీల్డ్ అధికారి నరేష్, సహకార సంఘం కార్యదర్శి తదితరులు కార్యక్రమంలో పాల్గొని ప్రజల సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో రైతులు, మహిళలు, యువత, స్వయం సహాయక సంఘాల సభ్యులు అధిక సంఖ్యలో



పాల్గొన్నారు. సాంస్కృతిక బృందం ప్రదర్శనల ద్వారా పొదుపు, ఆర్థిక క్రమశిక్షణ, బీమా పథకాల అవసరం, బ్యాంకింగ్ సేవల ప్రాముఖ్యతపై ప్రజలకు చైతన్యం కల్పించారు. గ్రామీణ ప్రజల్లో ఆర్థిక అవగాహన పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని పలువురు అభిప్రాయపడ్డారు.

# హిందూ మహా సముద్రంలోకి భారత్ నయా అస్త్రం..

## శత్రు దేశాలకు ముచ్చెమటలు

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 06 :**
భారత నౌకాదళ బలం మరింతగా పెరిగింది. హిందూ మహాసముద్ర ప్రాంతంలో దేశ భద్రతను శోధించే అత్యాధునిక సర్వే నౌక ఐఎన్ఎస్ సంశోధక్ తన సొంత కేంద్రమైన కొచ్చి నౌకాశ్రయానికి చేరుకుంది. స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందిన ఈ అధునాతన సర్వే వెస్సెల్ లార్జ్ విభాగపు నాలుగో నౌక, భారత నౌకాదళానికి చెందిన ప్రతిష్టాత్మక దక్షిణ నావికాదళం ఆధీనంలోకి ప్రవేశించింది. దీని రాకతో రాబోయే రోజుల్లో సముద్ర అంతర్భాగ పరిశోధనలలో భారత్ సాధించబోయే పురోగతి సరికొత్త మైలురాయిగా నిలవనుంది.గత నెల జూన్ 21వ తేదీన కోల్ కతాలో జరిగిన చారిత్రాత్మక రక్షణ రంగ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా ఈ నౌక అధికారికంగా భారత నావికాదళంలో చేరింది. కమిషనింగ్ కార్యక్రమం ముగిసిన అనంతరం, ఐఎన్ఎస్ సంశోధక్ కోల్ కతా నుంచి కొచ్చి వ్యూహాత్మక తీరానికి తన తొలి ప్రయాణాన్ని విజయవంతంగా ప్రారంభించింది. ఈ సుదీర్ఘ ప్రయాణంలో భాగంగా ఇది తూర్పు తీరంలోని విశాఖపట్నం, చెన్నై రేవులను సందర్శిస్తూ, చివరకు జూలై 5వ తేదీన తన గమ్యస్థానమైన కొచ్చికి చేరుకుందితమ హోమ్ పోర్టుకు చేరుకున్న ఐఎన్ఎస్ సంశోధక్ యుద్ధ నౌకకు అధికారులు, నావిక దళ సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. సముద్ర రక్షణ సంప్రదాయాల ప్రకారం ఈ నౌకకు వాటర్ కెనాన్ సెల్యూట్



ఇవ్వడం ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అలాగే నేవీ బ్యాండ్ తమ దేశభక్తి గీతాల ప్రదర్శనతో ఈ వేడుకలో ప్రత్యేక జోష్ నింపింది. ఈ గర్వకారణమైన క్షణాలను కళ్లారా చూసేందుకు నౌకలోని సైనికుల కుటుంబ సభ్యులందరూ పెద్ద ఎత్తున హాజరయ్యారు.

**బహుముఖ వ్యూహాత్మక సామర్థ్యం:**
ఈ అధునాతన నౌక కేవలం పర్యవేక్షణకు మాత్రమే పరిమితం కాకుండా, అనేక రకాల సేవలను అందించే సామర్థ్యం కలిగి ఉంది. ఇందులో అమర్చిన అత్యాధునిక హైడ్రోగ్రాఫిక్, ఓషియానోగ్రాఫిక్ సర్వే పరికరాలు సముద్ర గర్భంలోని లోతులు, మార్పులను ఖచ్చితంగా అంచనా వేస్తాయి. అంతేకాకుండా ఇక్కడ ఒకే వేదికపై హెలికాప్టర్ కార్యకలాపాలను నిర్వహించే డెక్ సౌకర్యం కూడా ఉంది. విపత్తుల సంభవించిన సమయాల్లో తక్షణమే స్పందించి సహాయ కార్యక్రమాలు పర్యవేక్షించేందుకు వీలుగా దీనిని రూపొందించారు.అత్యవసర పరిస్థితుల్లో ఐఎన్ఎస్ సంశోధక్ ను పూర్తి స్థాయి మొబైల్ ఆసుపత్రి నౌకగా మార్చే సదుపాయం కూడా ఇందులో ఉండడం విశేషం. ఆత్మనిర్భర్ భారత్ నినాదంలో భాగంగా పూర్తి దేశీయ పరిజ్ఞానంతో నౌకా నిర్మాణాన్ని చేపట్టడం రక్షణ రంగానికి ఎనలేని బలాన్ని ఇచ్చింది. ఐఎన్ఎస్ ఇక్షక్ తర్వాత దక్షిణ నావికాదళ పరిధిలోకి వచ్చిన రెండో భారీ సర్వే నౌకగా ఇది గుర్తింపు పొందింది. ఈ నౌక సముద్ర మార్గాల భద్రతను పెంచడంలో కీలకపాత్ర పోషించనుంది.

# 3,300 దాటిన వెనిజులా భూకంప మృతులు..!

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 06 :**
ఇటీవల సంభవించిన వరుస భూకంపాలతో కకావికలమైన వెనిజులా ఇప్పుడిప్పుడే కోలకుంటుతున్నది. ప్రకృతి విలయం మిగిల్చిన విషాదం నుంచి క్రమంగా తేరుకుంటున్నది. గత నెల 24న సెకన్ల వ్యవధిలో 7.2, 7.5 తీవ్రతతో వచ్చిన రెండు భారీ భూకంపాలతో వెనిజులా వణికిపోయిన విషయం తెలిసిందే. వందల సంఖ్యలో భవనాలు, నివాసాలు కుప్పకూలాయి. ప్రకృతి ప్రకోపానికి ఇప్పటివరకు 3,342 మంది మరణించారు. మరో 16,740 మంది గాయపడ్డారు. ఈ మేరకు నేషనల్ అసెంబ్లీ ప్రెసిడెంట్ జోర్గ్ రోడ్రిగ్జ్ తెలిపారు. 6,462 మందిని కాపాడామని చెప్పారు. అయితే అధికారిక లెక్కల ప్రకారం 17,345 మంది గల్లంతయ్యారు. భూకంప బాధితుల కోసం తాత్కాలికంగా 80 క్యాంపులు ఏర్పాటు చేసినట్లు అధికారులు వెల్లడించారు. శిథిలాల కింద చిక్కుకున్నవారిని రక్షించేందుకు సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయని తెలిపారు.

**థాంక్యూ భారత్..**
భారీ భకంపంతో విలవిలాడిన వెనిజులాను ఆదుకునేందుకు భారత్ నడుంభిగించింది. భూకంప బాధితులకు మానవతా సాయం అందించడానికి ఆపరేషన్ అమిస్తాద్ చేపట్టింది. భారత సైన్యానికి చెందిన ఫీల్డ్ హాస్పిటల్ యూనిట్, అత్యవసర సమయాల్లో క్షతగాత్రులకు అవసరమైన ప్రాథమిక చికిత్స అందించే సామర్థ్యమున్న రెండు మొబైల్ ఆసుపత్రి టెంట్లు సహా 35 టన్నులకు పైగా సహాయక సామగ్రి, ఔషధాలు, వైద్య పరికరాలను తీసుకెళ్లి సేవలందించింది. తాజాగా అక్కడి భారత్



ఆర్మీ ఫీల్డ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితుల ఫొటోలు, వీడియోలను విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణధీర్ జయస్వాల్ ఎక్స్‌లో పోస్టు చేశారు. ఘోర ప్రకృతి విపత్తు నుంచి ప్రాణాలతో బయటపడినవారు, వారి కుటుంబ సభ్యులు భారత్ సాయానికి కృతజ్ఞతలు చెబుతున్నారు.

# అయోధ్య విరాళాల చోరీ కేసు..

# అఖిలేష్ యాదవ్‌తో నిందితుడు సంప్రదింపులు..!

హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 06, ఉత్తరప్రదేశ్:
యూపీలోని అయోధ్య రామమందిరంలో భక్తులు సమర్పించిన విరాళాల చోరీ వ్యవహారం దేశవ్యాప్తంగా తీవ్ర సంచలనం రేకెత్తిస్తోంది. ఈ కేసులో కీలక నిందితుడిగా ఉన్న రామ శంకర్ యాదవ్ అలియాస్ టిన్నూ యాదవ్, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్‌తో నిరంతరం సంప్రదింపుల్లో ఉన్నట్లు ఫోన్ కాల్ డేటా ద్వారా తేలినట్లు తెలుస్తుంది. నిందితుడు గత ఏడాది కాలంగా అఖిలేష్ యాదవ్‌తో సన్నిహితంగా ఉంటున్నాడని, రోజుకు కనీసం రెండు సార్లు ఆయనతో ఫోన్‌లో మాట్లాడేవాడని, అలాగే పోలీసులు అరెస్ట్ చేయడానికి ముందు రోజు ఏకంగా మూడు సార్లు మాట్లాడినట్లు పోలీసుల విచారణలో తేలినట్లు సమాచారం. ఆలయంలో జరుగుతున్న ఈ విరాళాల చోరీ వ్యవహారం అఖిలేష్ యాదవ్‌కు ముందే తెలుసని, అయితే ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలకు కేవలం ఆరు నెలల సమయం మాత్రమే ఉండటంతో.. దీనిని రాజకీయంగా వాడుకునేందుకు ఇప్పుడు బయటపెట్టారనే చర్చ నడుస్తోంది. అయితే, అధికారికంగా దర్యాప్తు సంస్థలు గానీ, యూపీ పోలీసులు కానీ ఈ కాల్ డేటా లీకేజీ, అఖిలేష్ యాదవ్‌తో నిందితుడికి ఉన్న లింకులపై ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. నిజానికి, ఈ కేసులో అరెస్ట్ అయిన టిన్నూ యాదవ్.. రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ మాజీ జనరల్ సెక్రటరీ చంపత్ రాయ్‌కు గత 20 ఏళ్లుగా నమ్మకమైన డ్రైవర్‌గా, అనుచరుడిగా పనిచేశాడని రికార్డులు చెబుతున్నాయి. ఆలయ అడ్మినిస్ట్రేటివ్ విభాగంలో పనిచేస్తున్న అతను.. కౌంటింగ్ రూమ్ తాళాలు కలిగి ఉండి, నిఘా నేత్రాల కన్నుగప్పి ఇతర నిందితులతో కలిసి రూ. 80 లక్షల వరకు నగదు, నగలను పక్కదారి పట్టించినట్లు సిట్ ప్రాథమిక విచారణలో తేలింది. కోట్లాది మంది




నమ్మకం తో ముడిపడి ఉన్న విరాళాల సొమ్ము మాయమవ్వడంపై ఎస్పీ చీఫ్ అఖిలేష్ యాదవ్ న్యాయ విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్న తరుణంలో.. నిందితుడికి, ఆయనకు ముడిపెడుతూ వస్తున్న ఈ వార్తలపై మరింత స్పష్టత రావాల్సి ఉంది.

# పాకిస్థాన్‌కు 48 గంటల డెడ్ లైన్ ఇచ్చిన.. జాయింట్ అవామీ యాక్షన్ కమిటీ..!

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 06 :** పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో పాకిస్థాన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా సాగుతున్న ప్రజా నిరసనలు ఉగ్రరూపం దాల్చాయి. ఈ ప్రజా ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్న జమ్మూకశ్మీర్ జాయింట్ అవామీ యాక్షన్ కమిటీ పాకిస్థాన్ ప్రభుత్వానికి 48 గంటల డెడ్‌లైన్ విధిస్తూ అల్టిమేటం జారీ చేసింది. తమ డిమాండ్లను తక్షణమే నెరవేర్చకపోతే.. జులై 9న పాక్ ఆక్రమిత కశ్మీర్ వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని స్పష్టం చేసింది.ప్రస్తుతం పీవోకేలో గత కొన్ని రోజులుగా జరుగుతున్న ఆందోళనలు ఇప్పుడు తీవ్ర పోరాటంగా మారాయి. రావల్కోట్‌తో పాటు పలు ప్రధాన ప్రాంతాల్లో వేలాది మంది ప్రజలు వీధుల్లోకి వచ్చిన పాకిస్థాన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా దిక్కులు పిక్కటిల్లేలా నినాదాలు చేశారు. ఈ నిరసనల నేపథ్యంలో అక్కడ పరిస్థితి తీవ్ర ఉద్రిక్తంగా మారింది. పలు ప్రాంతాల్లో పోలీసులు, నిరసనకారుల మధ్య తీవ్ర ఘర్షణలు చోటుచేసుకున్నాయి. ఈ క్రమంలో జరిగిన కాల్పులు ఒకరు మరణించగా.. పలువురు గాయపడినట్లు తెలుస్తోంది.

**48 గంటల గడువు.. ఆపై ఉప్పెనే!**

పాక్ ప్రభుత్వానికి 48 గంటల డెడ్ లైన్ విధించిన జమ్మూకశ్మీర్ జాయింట్ అవామీ యాక్షన్ కమిటీ.. నిర్ణీత సమయంలోగా తమ సమస్యలపై ప్రభుత్వం స్పందించకుంటే జులై 9న చరిత్రలో నిలిచిపోయేలా పోరాటం చేపడతామని హెచ్చరించింది. తమ డిమాండ్లపై స్పష్టమైన నిర్ణయం వచ్చేవరకు ధర్నాలు, ఆందోళనలు ఆపేది లేదని కమిటీ స్పష్టం చేసింది. అంతే కాకుండా.. పీవోకేలోని స్థానికులతో పాటు విదేశాల్లో నివసిస్తున్న కాశ్మీరీ సమాజం అంతా జులై 9న జరగబోయే ఈ ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చింది.

**అంతర్జాతీయ సంస్థలకు ఆహ్వానం:**

పీవోకేలోని ప్రస్తుత పరిస్థితులను, పాక్ ప్రభుత్వం చేస్తున్న అణచివేతను ప్రపంచానికి చూపించేందుకు జమ్మూకశ్మీర్ జాయింట్ అవామీ యాక్షన్ కమిటీ ఓ కీలక నిర్ణయం తీసుకుంది. ఐక్యరాజ్యసమితి, ఇస్లామిక్ సహకార సంస్థ, అంతర్జాతీయ మీడియా, గ్లోబల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్లను జులై 9న పీవోకేకు వచ్చి ఇక్కడి వాస్తవ పరిస్థితులను స్వయంగా పరిశీలించాలని ఆహ్వానించింది. స్థానిక ప్రజల గొంతు నొక్కేందుకు పాక్ పాలకులు ప్రయత్నిస్తున్నారని జమ్మూకశ్మీర్ జాయింట్ అవామీ యాక్షన్ కమిటీ ఆరోపించింది.

**అసలేంటీ జమ్మూకశ్మీర్ జాయింట్ అవామీ యాక్షన్ కమిటీ?**

ఇది పీవోకేలో క్రియాశీలకంగా పనిచేస్తున్న వివిధ సామాజిక, వ్యాపార, విద్యార్థి, పౌర సంఘాల ఉమ్మడి వేదిక. పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్‌లో విపరీతంగా పెరిగిన ద్రవ్యోల్బణం, మితిమీరిన విద్యుత్ ఛార్జీలు, భారమైన పన్నుల వ్యవస్థ, నిత్యావసర వస్తువుల కొరత, స్థానిక ప్రజల



హక్కుల కోసం ఈ సంస్థ నిరంతర పోరాటాలు, నిరసనలను చేస్తోంది.

**ఇండియాను సహాయం కోరిన నిరసనకారులు:**

ఈ ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో నిరసనల నాయకుడు సర్దార్ అమన్ ఖాన్ ఎల్‌ఓసీ అవతలి వైపు ఉన్న ప్రజలకు, అలాగే ఇండియాకు ఓ కీలక విజ్ఞప్తి చేశారు. పాక్ ఆక్రమిత్ కశ్మీర్‌లో ఆహారపదార్థాలు, మందులు, ఇతర అత్యవసర వస్తువుల కొరత తీవ్రంగా ఉందని.. ఆర్థిక ఆంక్షలు, పాక్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల సామాన్య ప్రజలు రోజువారీ అవసరాల కోసం అల్లాడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే మానవతా దృక్పథంతో భారత్ తమను ఆదుకోవాలని ఆయన కోరారు. ఇదిలా ఉండగా.. ప్రస్తుతం పీవోకేలో పాక్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న నిరసనల వీడియోలు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి.

# లింగ నిర్ధారణ నేరం.. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు : డీఎం అండ్ హెచ్ఓ




**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 06, సంగారెడ్డి ప్రతినిధి:** గర్భస్థ శిశువు లింగ నిర్ధారణను అరికట్టడం, పీసీ అండ్ పీఎన్‌డీటీ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడం లక్ష్యంగా జిల్లా వైద్య అండ్ ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా వైద్య ,ఆరోగ్య శాఖ అధికారి డా. కె. లలితాదేవి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వైద్య నిపుణులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో స్కానింగ్ కేంద్రాల పనితీరు, చట్టం అమలు, రికార్డుల నిర్వహణ, గర్భిణులకు అందిస్తున్న వైద్య సేవలు, లింగ నిర్ధారణ నిషేధానికి సంబంధించిన నిబంధనలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా డీఎం అండ్ హెచ్ ఓ మాట్లాడుతూ.. గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ చేయడం లేదా ప్రోత్సహించడం చట్టరీత్యా నేరమని తెలిపారు. పీసీ అండ్ పీఎన్‌డీటీ చట్టాన్ని ప్రతి స్కానింగ్ కేంద్రం తప్పనిసరిగా పాటించాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు కూడా చట్టంపై అవగాహన పెంపొందించుకుని, ఎక్కడైనా లింగ నిర్ధారణకు సంబంధించిన అక్రమ కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే జిల్లా వైద్య అండ్ ఆరోగ్య శాఖ అధికారులకు సమాచారం అందించాలని కోరారు. మహిళా శిశు సంరక్షణ, బాలికల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.






# కాకినాడ చిన్నారి జ్ఞానేశ్వరి మిస్సింగ్ కేసులో కొత్త మలుపు... ఆ కియా కారు ఎవరిది?



కాకినాడ జిల్లా తుని మండలం సీహెచ్ అగ్రహారంలో తీవ్ర కలకలం రేపిన చిన్నారి జ్ఞానేశ్వరి అదృశ్యం కేసు కొత్త మలుపు తిరిగింది. దాదాపు నెల రోజులుగా ఆచూకీ లేకుండా పోయిన ఈ కేసులో, తాజాగా ఓ అనుమానాస్పద కారుపై పోలీసుల దృష్టి పడింది. ఈ పరిణామంతో దర్యాప్తు మరో కోణంలో వేగవంతమైంది.వివరాల్లోకి వెళితే, సుంకర గణేశ్, భవాని దంపతుల కుమార్తె జ్ఞానేశ్వరి (2) జూన్ 6న వారు పనిచేస్తున్న పామాయిల్ తోటలో ఆడుకుంటూ అదృశ్యమైంది. అప్పటి నుంచి పోలీసులు గాలిస్తున్నా చిన్నారి జాడ తెలియరాలేదు. అయితే, పాప అదృశ్యమైన రోజున ఓ కియా కారు అనుమానాస్పదంగా సంచరించినట్లు స్థానికులు గుర్తించారు. ఇప్పుడు గత రెండు రోజులుగా అదే కారు మళ్లీ ఆ పరిసర ప్రాంతాల్లో తిరుగుతుండటంతో కుటుంబ సభ్యులు, బంధువులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.నిన్న నర్సీపట్నం సమీపంలో తమ బంధువుల్లో ఒకరిని అదే కారు ఢీకొట్టిందని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. దీంతో అనుమానాలు మరింత బలపడ్డాయి. కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో అప్రమత్తమైన పోలీసులు, ఈ కొత్త కోణంపై లోతుగా దర్యాప్తు ప్రారంభించారు. అనుమానిత కారు వివరాలు, దాని కదలికలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు.

# నిందితులను అరెస్టు చేసి... నిర్లక్ష్యం వహించిన ఎస్ఐ ని సస్పెండ్ చేయాలి....

## ఉట్కూరి అశోక్ గౌడ్ బిజెపి జిల్లా అధ్యక్షులు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 06, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** పోచంపల్లి మండలానికి చెందిన వ్యవసాయదారుడు, బిజెపి నాయకులు, సురకంటి రంగారెడ్డి తండ్రి సురకంటి సాయిరెడ్డిపై జరిగిన దాడిని ఖండిస్తూ, వారికి జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ పోచంపల్లి పోలీస్ స్టేషన్ ఎదుట బిజెపి జిల్లా అధ్యక్షులు ఊట్కూరు అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు ధర్నా.... పెద్ద ఎత్తున రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్ మాట్లాడుతూ, వెంటనే నిందితులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నిసార్లు కంప్లైంట్ చేసిన పోలీసులు రంగారెడ్డి కుటుంబ సభ్యులను పట్టించుకోకుండా చులకనగా చూసారని, నిందితులు యదేచ్ఛగా తిరుగుతున్న వారిని అరెస్టు చేయకుండా వారికి పోలీసులు మద్దతు తెలపడం ఏంటని ప్రశ్నించారు. రంగారెడ్డికి బెదిరింపులు వచ్చిన పట్టించుకోకపోవడం వారి నిర్లక్ష్య వైఖరి కి నిదర్శనం అన్నారు. గత రెండు మూడు రోజులుగా బిజెపి జిల్లా నాయకులు పలుమార్లు వచ్చిన ఎస్ఐ నిర్లక్ష్య వైఖరి వహించడం సబబు కాదన్నారు. నిందితులకు వత్తాసు పలుకుతున్న ఎస్సైని వెంటనే సస్పెండ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు, కిసాన్ మోర్చా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పాకిస్తాన్ పై తిరుగులేని ఆధారాలు సేకరించిన కేంద్రం

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 06 :** ప్రపంచవ్యాప్తంగా సంచలనం రేపిన పహల్గాం ఉగ్రవాద దాడి కేసులో జాతీయ దర్యాప్తు సంస్థ అత్యంత కీలక అడుగు వేసింది. ఈ దాడి వెనుక మాస్టర్‌మైండ్‌గా వ్యవహరించిన, పాకిస్తాన్ కేంద్రంగా నడుస్తున్న లష్కరే తోయిబా, దాని అనుబంధ విభాగం ది రెసిస్టెన్స్ ఫ్రంట్ వ్యవస్థాపకుడు హాఫీజ్ సయీద్‌పై ఎన్ఐఏ తాజాగా సప్లిమెంటరీ ఛార్జ్‌షీట్‌ను దాఖలు చేసింది. జమ్మూలోని ప్రత్యేక కోర్టుకు దీన్ని సమర్పించింది.దేశ సార్వభౌమత్వాన్ని దెబ్బతీసే విధంగా యుద్ధం ప్రకటించడం, సరిహద్దుల అవతల నుంచి కుట్రలు పన్నడం వంటి అత్యంత తీవ్రమైన ఆరోపణలను ఎన్ఐఏ ఈ ఛార్జ్‌షీట్‌లో స్పష్టంగా పొందుపరిచింది. ఈ నేపథ్యంలో హాఫీజ్ సయీద్ పై బీఎన్ఎస్ తో పాటు యూఏపీఏ 1967లోని కఠిన సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. వ్యక్తిగత హోదాలోనే కాకుండా ఉగ్రవాద సంస్థ అధిపతిగా కూడా అతనిపై నేరారోపణలు మోపారు.పహల్గాంలో ఉగ్రవాద బీభత్సానికి పాకిస్తాన్ భూభాగం నుంచి అసలు కుట్ర కోణాన్ని హాఫీజ్ సయీద్ నడిపించినట్లు ఎన్ఐఏ అధికారులు ఈ ఛార్జిషీట్ లో కూలంకషంగా వివరించారు. సరిహద్దులకు అవతల సురక్షిత స్థావరంలో కూర్చుని భారత్ లో శాంతిభద్రతలకు ఏ విధంగా విఘాతం కలిగించాడో నిరూపించే బలమైన ఆధారాలను దర్యాప్తు బృందాలు సేకరించాయి. క్షేత్రస్థాయిలో జరిపిన లోతైన పరిశోధనలు, విశ్లేషణల ద్వారా సంపాదించిన శాస్త్రీయ, సాంకేతిక, డిజిటల్ సాక్ష్యాలను కోర్టు ముందు ఉంచారు.గతంలో దాఖలు చేసిన దాదాపు 1,597 పేజీల సుదీర్ఘమైన అసలు ఛార్జ్‌షీట్ కేసు దర్యాప్తునకు.. ఈ తాజా పరిణామాలు మరింత బలాన్ని చేకూర్చాయి. జమ్మూ కాశ్మీర్ సరిహద్దుల్లో వ్యూహాత్మకంగా ఉగ్రవాద కార్యకలాపాలను ప్రోత్సహించడం, స్థానిక యువతకు ఉగ్ర శిక్షణ ఇవ్వడం, భారత్‌కు వ్యతిరేకంగా వారిని రెచ్చగొట్టడం వంటి అంశాలపై ఎన్ఐఏ మొదటి నుంచి కీలక ఆధారాల కోసం అన్వేషిస్తూ వచ్చింది. ఈ క్రమంలో తనకు లభించిన ఆధారాలన్నీ కూడా తాజా ఛార్జిషీట్ లో పొందుపరిచింది.లష్కరే తోయిబా ముసుగులో పనిచేస్తున్న టీఆర్ఎఫ్ వంటి విచ్ఛిన్నకర శక్తులను సమూలంగా అణచివేయడానికి కేంద్ర దర్యాప్తు సంస్థలు చేస్తున్న దీర్ఘకాలిక వ్యూహంలో ఓ ముఖ్య ముందడుగు పడినట్టయింది. సరిహద్దుల అవతల ఉంటూ భారత్ భద్రతకు ముప్పుగా మారిన ఉగ్రవాద సంస్థల ప్రధాన సూత్రధారుల పాత్రను అంతర్జాతీయ వేదికలపై కూడా తిరుగులేని విధంగా నిరూపించడానికి ఈ నివేదికలు ఎంతగానో ఉపయోగపడతాయి.పహల్గామ్ లో గత ఏడాది ఏప్రిల్ 22న పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని ఈ ఘాతుక దాడి చోటు చేసుకున్న విషయం తెలిసిందే. మతం ప్రాతిపదికన పర్యాటకులను గుర్తించి, వారిపై ఉగ్రవాదులు విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. ఈ విషాదకర ఘటనలో 25 మంది పర్యాటకులు, ఓ స్థానిక పౌరుడు సహా మొత్తం 26 మంది ప్రాణాలు కోల్పోయారు. దీనిపై గత ఏడాది డిసెంబర్ 15న మొదటి ఛార్జ్‌షీట్ దాఖలైంది. ఇప్పుడు దీనికి సప్లిమెంటరీ జత అయింది



Edited, Published and Owned by Konadoddi Naveen Kumar and Printed at Srinith Publications Falcon Printing Press #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. And Published from #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. Editor's Konadoddi Naveen Kumar, Dr.Tadhkal Rahul Kumar Reg. No.TEL-TEL/2023/12249. Email.HyderabadPulse23@gmail.com, Web:www.HyderabadPulse.com, Cell: +91-94406 53413, +91-9989834020.